# సుమబాల

## అంతర్జాల పిల్లల మాసపత్రిక

01-07-2026 సంపుటి -1 జులై సంచిక-7 రూ50/-



సుమబాల

# సుమబాల

అంతర్జాల పిల్లల మాసపత్రిక



## సుమబాల పరివారం

సంపుటి :1 మే 2026 సంచిక:5

సంపాదకురాలు :అవుతు శ్రీవిద్య

సహ సంపాదకులు :ఈ శ్రీనివాస రెడ్డి

ముఖచిత్రం & ఏ ఐ చిత్రాలు :మోక్షదేవ్

గ్రాఫిక్స్:జ్ఞానిక

**చందా వివరాలు:**

సంవత్సర చందా రూ 500 (ఆన్లైన్ )

సంవత్సర చందా రూ 1000 (ప్రింట్)

ప్రకటనలు , చందాలకు మరియు రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ప్రచురణ

**సుమతి పబ్లికేషన్స్**

(RC NO.:538/2006 )

హౌస్ నం :26 -46 -79,వేణుగోపాల నగర్,

గుంటూరు ,ఆంధ్రప్రదేశ్



# మా విన్నపం ...





**సుమబాల.. బాలల చేతిలో సుమమాల**

చక్కని కథలతో.. ధారావాహికలతో.. అందమైన రంగురంగుల బొమ్మలతో జనవరి – 2026 సంచిక మీ ముందుకు వచ్చేసింది.

అచ్చులో కూడా అందుబాటులో వుంది మీ అభిమాన సుమబాల పత్రిక.


అప్పటి చందమామను గుర్తుకు తెచ్చేలా ఉత్తమ సంస్కారాలతో, అలనాటి చందమామకు రచనలు చేసిన అతిరథ మహారథుల సహకారంతో సుమబాల సృష్టి జరిగింది.

మీ అందరి ప్రోత్సాహ సహకారాలతో ఈనాటి బాలలకు కూడా, ఆనాటి చందమామను పోలిన సుమబాల పరిచయం చెయ్యడం సాధ్య పడుతుంది. ఈ బాలలు కూడా తమ బాల్యంలోని మధురిమలను మరువలేని జ్ఞాపకాలుగా మనలాగే మార్చుకోనివ్వండి.

ఈ సందర్భంగా గాలిబ్ పలుకులు స్ఫురణకు వస్తున్నాయి –

దేవుడితో అంటాడు – ఉందో లేదో తెలియదు నీ స్వర్గం తిరిగిచ్చేయ్ నా బాల్యం. తిరిగిచ్చేద్దాము వారికి ఆ అందమైన బాల్యాన్ని సుమబాల వారి చేతికి అందించి.

మీ ప్రియమైన చిన్నారులకు ఈ సాహితీ చందమామను కానుకగా అందివ్వండి. వారి ముఖంలోని సంతోషపు వెలుగులను మీ గుండెల్లో నింపుకోండి.





# లోపలి పేజీలలో .....

## చిన్నకధలు:

1.ఎత్తుకు పైఎత్తు

2. భలే భలే అమ్మమ్మ

3.అహంకారం

4.ఐసరబజ్జి పుల్లయ్య

టక్కరి నక్క

5. నిదానమే ప్రధానం

## పెద్ద కధలు :

1.అక్క చెల్లెలు

## బాల గేయాలు:

1. బొమ్మలమ్మ బొమ్మలు

2. చెడుకు చెడుగుడు

3.ఎగిరే తారజువ్వలు

## బొమ్మల కధలు:

అలీ బాబా 40 దొంగలు

రాము & రోబో

## సైన్సు కధలు:

కోపర్నికస్

## నీతి కధలు:

చిరంజీవులు

అక్బర్ బీర్బల్ కధలు

తెనాలి రామకృష్ణ కధలు

ముల్లా నసీరుద్దీన్ కధలు

నీతి చంద్రిక కధలు

భేతాళ కధలు

## ధారావాహికలు :

మహాభారతం

సంజయుడు

తన్హాజి

## పోటీలు:

1.బొమ్మకు కధ


2.బొమ్మలు వేసి పంపండి

3. పజిల్



## ఇంకా ...

1.రోబో సంగతులు ,2.విహారి ,3.మెదడుకు మేత 4.వేమన పద్యాలు 5. సుమతీ శతకం 6.బొమ్మలు చేద్దాం 7. రంగులు వేద్దాం 8. కనుక్కోండి చూద్దాం 9. తేడాలు కనిపెట్టండి 10.చూడాల్సిన సినిమా 11.వండర్ కిడ్స్ 12. డబ్బు విలువ నేర్పుదాం





# బడి పిలుస్తోంది

'మా పిల్లలు చాలా పెద్ద స్కూల్లో చదువుతున్నారు' అని పేరెంట్స్ అనుకున్నంత మాత్రాన అది మంచి స్కూల్ అయిపోదు. 'ఏదో చిన్న స్కూల్లో చదువుతున్నారులే' అన్నంత మాత్రాన అది చెడ్డ స్కూల్ అయిపోదు. చాలా ఎక్కువ ఫీజు ఉన్నది చాలా మంచి స్కూల్ అనే భావన తల్లిదండ్రుల్లో ఉంది. దగ్గరగా ఉందనో, ట్రాన్స్పోర్ట్ ఉందనో, అందరూ అక్కడే చదువుతున్నారనో... రకరకాల కారణాల వల్ల తల్లిదండ్రులు పిల్లలను ఎంచిన స్కూళ్లలో చేరుస్తుంటారు. చేర్చి, మళ్ళీ స్కూల్ వైపే చూడకుండా క్లాసుల మీద క్లాసులు చదివిస్తుంటారు. మన పిల్లలకు వచ్చే మార్కులను బట్టే అది మంచి స్కూల్ అనుకునేవారు కూడా ఉంటారు. అంటే పిల్లలకు నూటికి 90కి పైన వస్తున్నంత కాలం ఆ స్కూల్ ఎలా ఉన్నా వారికి పర్వాలేదు. కాని ఇలాంటి అంచనాలన్నింటితో ఒక స్కూల్ని ఎంచడం విద్యార్థికి ఏదో ఒక మేర నష్టం చేయడమే అంటున్నారు నిపుణులు. కాబట్టి మీ పిల్లలు వెళ్ళే స్కూల్క్ గురించి ఒకటికి రెండు సార్లు ఆలోచించి , మంచి టీచర్లు ఉన్నారో లేదో విచారించి చేర్చండి .అంతేగాని ఎవరో చెప్పారని , పక్క వాళ్ళు చేర్చారని గుడ్డిగా చేర్చకండి .

మీ పిల్లల భవిష్యత్తు మీరు చేర్చే స్కూల్పై ఆధారపడి ఉంటుంది అని గుర్తుంచుకోండి

# సుమబాల



# తమాషాలెక్కలు

## గణిత వినోదం-4

**పిల్లలూ !** . మరో గణిత వినోదంతో మి ముందుకువచ్చేసాను.ఈసారి మిరు, మి స్నేహితునితో ఈ గణిత ఆటను ఆడి వాళ్ళను ఆశ్చర్యపరచవచ్చు.అదెలాగో చూద్దామా!

మీ స్నేహితుడిని ఒక తెల్ల కాగితం మీద ముందుగా వరస సంఖ్యలు 1 నుంచి 10 వరకు ఒకదాని కింద ఒకటి, వ్రాసుకోమనండి .ఇప్పుడు అతనికి నచ్చిన ఒక అంకె లేదా రెండంకెల సంఖ్యలు రెండింటిని ఇంతకుముందు వ్రాసుకున్న 1,2 అంకెల పక్క వ్రాసుకోమనాలి. ఆ తర్వాత 1,2 వరస సంఖ్యలలో వ్రాసిన ఆ రెండింటిని కలిపి 3వసంఖ్యగా వ్రాయమనాలి. ఈసారి 2,3 వరస సంఖ్యలలో వాటిని కలిపి 4 వ సంఖ్యగా వ్రాయమనాలి.ఇలా 10 సంఖ్యల వరకు వ్రాసుకోమనాలి. ఇలా 10 సంఖ్యలు అతను వ్రాసిన తర్వాత మీకు ఒక క్షణం చూపించమనండి. మీరు వాటన్నింటి మొత్తం తక్షణమే చెప్పి ఆశ్చర్యపరచవచ్చు. కావలిస్తే అతనిని మొత్తం చేసి చూసుకోమనండి. మీరు చెప్పిన మొత్తం వస్తుంది,అతను ఆశ్చర్యపోయేలా.

ఉదా: మొదటి , రెండు సంఖ్యలు 7,11 అనుకుందాం, అప్పుడు 3వ సంఖ్య7,11లను కలపగా 18 అవుతుంది.4వ సంఖ్య 11,18 లను కలుపగా 29 అవుతుంది.ఇలా 10 వరకూ ఒకదాని కింద ఒకటి ఈ దిగువ చూపినట్లుగా వ్రాసుకోవాలి.

1. 7

2. 11

3. 18--> (7+11)

4. 29--> (11+18)

5. 47--> (18+29)

6. 76--> (29+47)

7. 123--> (47+76)

8. 199--> (76+123)

9. 322--> (123+199)

10. 521--> (199+322)



వీటన్నింటి మొత్తం 10 వ సంఖ్య వ్రాసిన తక్షణం 1353 అని చెప్పేయవచ్చు

కిటుకు: అతను 7వ సంఖ్య వ్రాసేసరికే మీరు జవాబు సిద్ధం చేసేసుకోవచ్చు అదెలాగంటే 7వ సంఖ్య ఏదైతే దానిని మనసులో 11 చే గుణించితే అదే వాటన్నింటి మొత్తం అవుతుంది. మరికొన్ని ఉదాహరణలు పరిశీలించండి ఇది నిజమా,కాదా తెలుసుకోవడానికి.

-కొమ్ముల వెంకట సూర్యనారాయణ






# ఎత్తుకు పై ఎత్తు

అది ఓ ప్రైవేటు కాలేజీ. కులం మతం, స్త్రీ పురుష బేధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే విద్యా క్షేత్రం.

స్థానిక ఎమ్మెల్యే అయిన దీన ద రాయల్ గారు నడిపే ఈ కాలేజీలోనే రాము, రవిరాజ్లు కూడా చదువుతున్నారు. రాము అతి పేద కుటుంబీకుడై, పల్లెటూరు నుండి వచ్చినవాడు. రవి రాజ్ మాత్రం ధనికుడైన దీన్ దాయాల్గారి కుమారుడే.

రవి చదువు పైన దృష్టి పెట్టి కాలేజీలో తాను టాపర్.గా నిలిచేవాడు. రవిరాజ్ మాత్రం చదువును నెగ్లెక్ట్ చేస్తూ, కాలేజీలోని ఆడపిల్లలను గేలి చేస్తూ అల్లరి చిల్లరగా తిరిగే వాడు.

రాము కాలేజీ టాపర్ కావున ఆడపిల్లలందరూ అతన్ని అభిమానించేవారు. ఎన్నోసార్లు అందులో కొందరు ఆడపిల్లలు క్లోజ్ గా అతనితో ఉండాలని చూసినా రాము వారిని పట్టించుకునే వాడు కాదు.

ఇలా ఉండగా ఆ కాలేజీ ప్రెసిడెంట్ ఎన్నికలు వచ్చాయి. రామును ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ గా ఎన్నుకోవాలని ఆ కాలేజీ విద్యార్థులు ఆశించారు. కానీ రాముకు పోటీగా రవి రాజ్ నిలబడ్డాడు. అంతేకాకుండా తోటి విద్యార్థులందరితో “మీరంతా నాకే ఓటేసి గెలిపించాలి. మీరు అలా చేయకపోతే మీ అందరి అంతు చూస్తా. ఈ కాలేజీ ఓనర్ మా నాన్నగారే. కావున నే చెప్పినట్లు చేస్తే మీకు ఏ ప్రాబ్లం ఉండదు. జాగ్రత్త “అని హెచ్చరించాడు.

రవిరాజ్ హెచ్చరికను విన్న విద్యార్థుల బృందమంతా కొంతసేపు అయోమయానికి గురై,అయితే ఏమి మనమంతా ఒక్క తాటిపై ఉండి ఓట్లు వేస్తే రాము గారిని గెలిపించుకోవచ్చు. అతని మాటలను పట్టించుకోవద్దు. రేపట్నుంచే మనమంతా మన ప్రచారాన్ని ప్రారంభిద్దాం అని వెళ్ళిపోయారు.

మరునాడు ఉదయం భవాని అను విద్యార్థిని గర్ల్స్ బృందానికి నాయకత్వం వహించి ప్రచార మొదలు పెట్టిన విషయం తెలుసుకుని రవి రాజ్ వెంటనే అక్కడికి వచ్చి వారితో’’మీకు మొదలే చెప్పాను.ఐనా నా మాటను లెక్క చేయక ప్రచారం మొదలు పెట్టారు. ఇక మిమ్మల్ని



# కథ

వదలను అంటూ తన పిస్తోల్తో భయపెట్ట పోయాడు. ఈ అకస్మాత్ పరిణామాన్ని స్తంభం చాటు నుండి గమనించిన రాము వెంటనే అక్కడికి వచ్చి రవి రాజ్ చేతి లోని పిస్టల్ను అడ్డుకొని తన చేతిలోకి తీసుకొని విద్యార్థి బృందాలతో " చూడండి! మీరెవరు నాకోసం ప్రచారం చేయొద్దు. నేను స్వయానా పోటీ నుండి తప్పుకుంటున్నాను."అన గా విద్యార్థి బృందంలో నుండి ఎవరో ఒకతను" విత్.డ్రా డేట్ అయిపోయిన తర్వాత మీరు ఇప్పుడు పోటీ నుండి తప్పుకుంటున్న అంటే ఏం లాభం సార్. మీరు పోటీలో ఉన్నట్లేగా" అని అనగా , నీవు అన్నది కరెక్ట్.

అందుకే నాకు మీరు ఓట్లు వేయక రవిరాజ్ గారికి వేయండి. అని అని విద్యార్థి బృందాన్ని ఒప్పించి అక్కడ నుంచి పంపించాడు.

ఈ పరిణామాన్ని గమనించిన రవి రాజ్ అక్కడినుంచి సంతోషంగా వెళ్ళిపోయాడు.

ఎలక్షన్ రోజు రానే వచ్చింది. ఉదయం 7:00 కల్లా ఓటింగ్ జరుపుటకు అన్ని ఏర్పాట్లు ఎలక్షన్ అధికారులు చేశారు.

కాలేజీ విద్యార్థులు ఒకరి వెంట ఒకరు బారులు కట్టి వచ్చి తమ తమ ఓటు వేసి వెళ్ళిపోతూ రాముకు విజయ చిహ్నం రహస్యంగా చూపిస్తూ వెళ్లిపోయారంతా. రాము కూడా వారికి ప్రతి జవాబు రహస్య సంకేతంతో సైగల ద్వారా పంపి తాను కూడా అక్కడి నుండి నిష్క్రమించాడు.

సాయంత్రం ఐదు గంటలకు బ్యాలెట్ పేపర్లన్నీ లెక్కబెట్టడం కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసి సాయంత్రం ఏడున్నరకు రాము గారు విజయం సాధించినట్లు అనౌన్స్మెంట్ చేశారు. అది విన్న విద్యార్థి బృందమంతా ఆనంద ఉత్సాలతో కేరింతలు కొట్టడం చూసిన రవి రాజ్ ఈ హఠాత్ పరిణామానికి తట్టుకోలేక సహనం కోల్పోయి రామును, విద్యార్థి బృందాన్ని అడ్డుకోబోయి పొరపాటున మెట్ల పై నుండి కాలు జారి కిందపడి గాయపడ్డాడు. గాయపడ్డ అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోని మరణించాడు.

దైవమే అతనికి తగిన శిక్ష విధించాడని, ఇక అతనితో మనకి ప్రమాదాన్ని ఆ దేవుడే తప్పించాడని విద్యార్థి బృందమంతా సర్ది చెప్పుకొని, విజయం సాధించిన రాముకు కంగ్రాట్యులేషన్స్ చెప్తూ అక్కడినుంచి అందరూ నిష్క్రమించారు.

-.గుర్రాల లక్ష్మారెడ్డి"



# భలే భలే అమ్మమ్మ

అమ్మమ్మ వసంత వంటింట్లో లడ్డూలు చేస్తున్న కమ్మటి వాసన ఇల్లంతా గుప్పుమంది. వేసవి సెలవులు కావడంతో వసంత మనవళ్లు, మనవరాళ్లు అందరూ రేపల్లెకు వచ్చారు. ఆడుతూ పాడుతూ అల్లరిచేస్తూ సరదాగా గడుపుతున్నారు.

ఇంతలో శౌనక్ “ఆ .. ఇది నా మామిడిపండు, నువ్వెందుకు తీసుకున్నావు?” అని తమ్ముడు మౌనీష్‌తో గొడవపడుతున్నాడు.

“వాడి తప్పేమీ లేదు. నువ్వు ఇప్పటికే మూడు మామిడి రసాలు తినేశావు. మాకు మిగల్చవా?” అని మరో అమ్మాయి క్రిష లెక్కలేసింది.

గొడవ పెద్దదవుతుండడంతో ఈ విషయాన్ని ఐరా పరుగుపరుగున వెళ్లి వాళ్ల అమ్మమ్మ చెవిలో వేసింది. అమ్మమ్మ చేతులు కడుక్కుని ఒక పెద్ద పళ్లెంలో లడ్డూలను తీసుకుని బయటకు వచ్చింది.

పిల్లల చేతిలో లడ్డూ పెడుతూ “పిల్లలు మీరంతా ఎక్కడెక్కడో ఉంటారు. కేవలం వేసవి సెలవులకు ఇక్కడికి వస్తారు. అవునా, అలాంటి సమయంలో అందరూ ఒక్కటిగా ఉండకుండా ఎందుకు గొడవలు చెప్పండి. మీకు తెలుసుగా కలిసి ఉంటే కలదు సుఖమని” అంటూ వారికి అర్థమయ్యేలా చెప్పింది.

పిల్లలందరూ తప్పు చేసినట్టు ఒకరినొకరు చూసుకుని తలదించుకున్నారు.

“సరే సరే. ఇప్పుడు ముఖాలు వేలాడదీసుకోకండి. తప్పులు అందరూ చేస్తారర్రా. మీరే కాదు ఒక మామిడి చెట్టు కూడా తప్పు చేసింది తెలుసా” అంది అమ్మమ్మ పిల్లల దృష్టి మరల్చాలని.


అంతే ఒక్క ఉదుటన పిల్లలందరూ అమ్మమ్మ పక్కన చేరి “అవునా? మామిడి చెట్టు ఏం చేసింది అమ్మమ్మా?” అని ఆరా తీశారు.

అమ్మమ్మ చిన్నగా నవ్వుతూ “చెబుతా చెబుతా. అనగనగా ఒక ఊళ్లో ఓ మామిడిచెట్టు ఉండేది. వేసవిలో మాత్రమే వచ్చే మామిడిపండ్ల కోసం అందరం ఆత్రుతగా ఎదురుచూస్తుంటాం కదా. అందుకే తానే

గొప్ప అని, అందరికీ తనంటేనే ఇష్టమని తెగ విర్రవీగేది. ఒకవేళ తాను కాయలు, పండ్లు ఇవ్వకపోతే జనమంతా విలవిలలాడిపోతారని డాబులుపోయింది. మామిడిపండ్లు లేకుంటే జనం ఏం చేస్తారో చూద్దామని ఓ ఏడాది పిందెలు కూడా రాకుండా జాగ్రత్తపడింది. ఆకులు రాలుస్తూ, ఎండిపోయినట్టు వాలిపోయింది. ఇదంతా చూసిన గ్రామస్థులు చెట్టు మోడువారిందని భావించి, ఆ మరునాడు గొడ్డలితో నరికేద్దామని, ఆ స్థానంలో మరో మామిడి మొక్కను నాటాలని అనుకున్నారు. అప్పుడుగానీ మామిడిచెట్టుకు తానెంత తప్పు చేశానో తెలియలేదు. గర్వంతో తన ప్రాణాలపైకే తెచ్చుకుందని గుర్తెరిగి వెంటనే పిందెలు వచ్చేలా చేసింది. దీంతో గ్రామస్థులు చెట్టును నరకకుండా అలానే వదిలేశారు" అని ముగించింది.

పిల్లలంతా "భలే భలే" అంటూ చప్పట్లు కొట్టారు.

"మీరంతా ఈ కథ ద్వారా తెలుసుకున్న నీతి ఏంటి" అనడిగింది అమ్మమ్మ.





# అహంకారం

అది ఉన్నత ప్రాధమిక పాఠశాల ఆవరణం. అక్కడ కూర్చోబెట్టిన విద్యార్థులందరికీ, పౌరాణికగాథల ద్వారా సామాన్య జ్ఞానం అందించడానికి ప్రధానోపాధ్యాయులుగారు చేస్తున్న ప్రయత్నంలో ---

డ్రాయింగ్ మాస్టారుగారు వేసిన చిత్రాన్ని అక్కడున్న ప్రొజెక్టర్ ద్వారా పెద్దదిగా చూపిస్తూ –

“పిల్లలూ, ఈ బొమ్మలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి” అని అడిగేరు.

ఆ బడిలోని పిల్లలకు అబ్బిన క్రమశిక్షణతో, జవాబు చెప్పాలనుకున్న విద్యార్థులు మాత్రమే చేతులు ఎత్తేరు.

ఒక విద్యార్థికి నువ్వు చెప్పు అనగానే – “ఏనుగు మరియు మొసలి మాస్టారుగారూ”

మరొక విద్యార్థికి నువ్వు చెప్పు అనగానే – “గరుత్మంతుని మీద కూర్చున్న విష్ణుమూర్తి మాస్టారుగారూ” మరొక విద్యార్థికి నువ్వు చెప్పు అనగానే – “మొసలి మెడను కోస్తున్న చక్రం మాస్టారుగారూ”

మరొక విద్యార్థికి నువ్వు చెప్పు అనగానే – “చుట్టూ నిలబడిన ఏనుగులు మాస్టారుగారూ” ఈ నాలుగు జవాబులతో, చేతులు ఎత్తిన మిగతా విద్యార్థులు వారి చేతులు దింపేసేరు.

“పిల్లలూ, మీరు ఇప్పుడు చూసినది గజేంద్రమోక్షం అనే ఒక పౌరాణిక కథ తాలూకా చిత్రం.

ఏనుగు మొసలి దెబ్బలాటలో, మొసలిని గెలవలేని ఏనుగు విష్ణుమూర్తిని ప్రార్థిస్తే, ఆయన వచ్చి చక్రంతో మొసలి తల నరికి ఏనుగును కాపాడేరు.

ఈ కథ ఈ కథ ద్వారా మనం తెలుసుకోవలసినది ఏమంటే –

మొసలి ఉన్న నీటిలోకి వెళ్ళిన ఏనుగు చుట్టుపక్కల ఉన్న ఏనుగులన్నింటికీ రాజు, చాలా బలం కలిగినది కూడా. చాలా బలం ఉంది పైగా రాజు కాబట్టి ఆ ఏనుగుకి గర్వం అహంకారం ఎక్కువ. నీటిలోకి దిగిన ఏనుగు నీరు త్రాగి లేక స్నానం చేసి బయటకు రావాలి. కానీ, అలా చేయకుండా, ఆ నీటిని అల్లకల్లోలం చేస్తూ ఇష్టం వచ్చినట్టు ఆ నీటిలో ఆడుకుంటూంది.



# పెద్ద కథ

ఆ నీరు ఉన్న ప్రదేశం మొసలికి తన ఇల్లు లాంటిది. భూమి మీద తిరిగే ఏనుగుకి అది ఇల్లు కాదు.

ఎవరైనా మన ఇంటికి వచ్చి మన ఇల్లు పాడు చేస్తే మనం ఊరుకోము కదా. అలాగే, తన ఇల్లు పాడు చేస్తున్న ఏనుగుకి బుద్ధి చెప్పాలని మొసలి ఏనుగు కాలు కొరికింది.

వెంటనే, ఏనుగు బలంగా తన కాలు విదల్చగానే, మొసలి ఎగిరి ఆ నీటిలోనే కొంత దూరంలో పడింది. ఏనుగు అలా చేయడంతో మొసలికి బాగా కోపం వచ్చి ఏనుగు కాలును గట్టిగా తన పళ్లతో పట్టుకుంది. చాలా బలం గల ఏనుగు మరలా తన కాలును ఇంకా బలంగా విదిల్చింది. కోపం పెరిగిన మొసలి తిరిగి వచ్చి ఏనుగు కాలును గట్టిగా కొరుకుతూ పట్టుకుంది. ఆ విధంగా, ఏనుగు మొసలి దెబ్బలాడుకుంటూ ఉంటే, నీరు తన ఇల్లు కాబట్టి మొసలి బలంగానే ఉంది. నీరు తన ఇల్లు కాకపోవడంతో, అదే పనిగా దెబ్బలాట కొనసాగిస్తున్న ఏనుగు బలం మెల్ల మెల్లగా తగ్గుతూ అలసిపోసాగింది.

చుట్టుపక్కల ఉన్న ఏనుగులు, తమ రాజు ఆపదలో ఉన్నా, నీటిలో దిగితే తమకు కూడా ఏ ఆపదైనా వస్తుందేమో అన్న భయంతో, ఒక్క ఏనుగు కూడా రాజుగారి సహాయం కోసం నీటిలోకి దిగలేదు. ఎవరైనా దెబ్బలాడుకుంటే, చుట్టూ ఉన్న వాళ్లు చూస్తూ ఉంటారు తప్పితే, సహాయానికి రారు అని ఈ కథ ద్వారా మనం తెలుసుకోవాలి.

నీటిలో ఉన్న ఏనుగుకి తన బలం క్షీణిస్తున్నదని తెలిసినా, తన దెబ్బలాటను చూస్తున్న పరివారం ఎదురుగుండా తన ఓటమిని అంగీకరించడానికి పదవి అహంకారం అడ్డొస్తున్నాయి. సమయం గడుస్తున్న కొద్దీ, నీటిలోనే ఉన్న మొసలి బలం ఏమాత్రం తగ్గక పోగా, ఏనుగు బలం కొంచెం కొంచెం తగ్గసాగింది. ఎప్పుడైతే ఏనుగు బలం బాగా తగ్గసాగింది అని తెలిసిందో, మొసలి ఏనుగు కాలును చాలా గట్టిగా కొరికి పట్టుకుంది. ఏనుగు మొసలి పళ్ల మధ్యలోంచి కాలును తీసుకోలేక రక్తం కారసాగింది.

అలా చాలా సమయం అయిన తరువాత, తాను తన స్వంత బలంతో మొసలి పట్టును వదిలించుకోలేను అని గ్రహించింది ఏనుగు. ఆ గ్రహింపుతో, ఏనుగుకు అంతవరకూ ఉన్న అహంకారం పూర్తిగా పోయింది.

తగ్గిపోతున్న తన బలం తెలుసుకున్న ఏనుగు, మొసలి నోటిలో ఉన్న తన కాలు బయటకు తీసుకొనేందుకు తనకు సహాయం చేసేందుకు తన వారు ఎవరూ రారు అని గ్రహించి, అన్ని జీవులను కాపాడే భగవంతుని –

స్వామీ, నాకు ఏమాత్రం బలం లేదు, ధైర్యం పోయింది, ప్రాణాలు పోతున్నాయనిపిస్తోంది, మూర్ఛ వస్తోంది, అలసిపోయిన నాకు కష్టంగా ఉంది, నువ్వు తప్ప ఎవరూ నాకు తెలియరు,ఈ దీనుడిని క్షమించి, నువ్వే వచ్చి నన్ను కాపాడు ఈశ్వరా –అని మనసా వాచా ప్రార్థించింది.

ఎప్పుడైతే ఏనుగు అలా ప్రార్థించిదో, శ్రీ మహావిష్ణువు ఆ క్షణంలో ఎలా ఉన్నవాడు అలాగే ఏనుగు దగ్గరకు వచ్చేడు. విష్ణుమూర్తి అలా ఎందుకు ఎక్కడికి వెళ్తున్నాడో తెలియక, అతని వెనకనే లక్ష్మీ దేవితో సహా వైకుంఠంలో ఉన్నవారందరూ వచ్చేసేరు. నువ్వు తప్ప నాకు దిక్కు లేదు అని ప్రార్థించే భక్తులను కాపాడడానికి విష్ణుమూర్తి ఆ విధంగా ప్రత్యక్షం అవుతాడు అని ఈ కథ ద్వారా మనం తెలుసుకోవాలి.

అలా వచ్చిన విష్ణుమూర్తి తన చక్రంతో మొసలి తలను నరికి ఏనుగును రక్షించేడు. ఏనుగుకి తన బలం మీద విపరీతమైన అహంకారం ఉన్నంత కాలం భగవంతుడు గుర్తుకు రాలేదు.

ఎంత బలమున్నా ఆ బలాన్ని చూసుకొని అహంకరించకూడదు అని ఈ కథ ద్వారా మనం తెలుసుకోవాలి.అహంకారం వీడి భగవంతుని శరణు వేడే భక్తులను ఆయన క్షణంలో కాపాడి రక్షిస్తాడని కూడా ఈ కథ ద్వారా మనం తెలుసుకోవాలి.

ప్రతీరోజూ, మీరంతా రాత్రి నిద్రపోయే ముందర ఈ కథ గుర్తు చేసుకొని, ‘నారాయణా’ అని భగవంతుడికి నమస్కారం చేసుకోవాలన్నది జ్ఞాపకం ఉంచుకోండి.

ఇక అందరూ జాగ్రత్తగా ఇళ్లకు వెళ్ళండి” – అని ప్రధానోపాధ్యాయులవారు తన పాఠాన్ని ముగించేరు.

**మద్దూరి నరసింహామూర్తి**



## బాల గేయం

ఎగిరే తారాజువ్వలమై...
రగిలే నిప్పురవ్వలమై....
(బాలల విప్లవం కవిత)

వస్తున్నాం...
వస్తున్నాం బాలలం...
భావి భారత పౌరులం...
బయలుదేరి వస్తున్నాం...
భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం...

వస్తున్నాం...
వస్తున్నాం బాలలం...
రయ్ రయ్ మని రాకెట్లలా...
బుయ్ బుయ్ మని బులెట్లలా...
హస్తం చూస్తాం...నేస్తం చేస్తాం...
మోసం చేస్తే.......మీసం తీస్తాం...

వస్తున్నాం...
వస్తున్నాం బాలలం...
ఎగిరే తారాజువ్వలమై...
రగిలె నిప్పురవ్వలమై ...
రణభేరి మ్రోగిస్తూ రణశూరులమై...

వస్తున్నాం...
వస్తున్నాం బాలలం ...
జాతికి చక్కని జవాబులం...
అవినీతికి మ్రొక్కని నవాబులం...
ఉచ్చులు విసిరినా చిక్కని ఉడతలం...
బుర్రల బూజులు దులిపె బుడతలం...


వస్తున్నాం...
వస్తున్నాం బాలలం...
అన్యాయాన్ని అక్రమాలను
ఎదిరించే అగ్ని జ్వాలలం...
పుణ్య పురుషుల మెడలో
నిదురించె పూలమాలలం...

వస్తున్నాం...
వస్తున్నాం బాలలం...
భావి భారత పౌరులం...
చిరునవ్వులు చిందిస్తూ
అందిస్తె మీరు మాకు ఆశీస్సులు...
చిటికెలో కత్తిరిస్తాం
చీకటి వ్యాపారస్తుల శిరస్సులు...

(మహాకవి శ్రీశ్రీ కి విప్లవజోహార్లతో...)

రచన:
పోలయ్య కవి కూకట్లపల్లి

# చిరంజీవులు



## యుగంధరుడు!

ఓరుగల్లు గోడలపై ఆ ఉదయం మబ్బులు కమ్ముకున్నాయి. గాలి నిశ్శబ్దంగా వీస్తున్నా యేదో అపశకునాన్ని మోసుకువస్తున్నది. కాకతీయులకు గర్వకారణమైన ఓరుగల్లు కోట గోపురాలపై సైనికులు అప్రమత్తులై గస్తీ కాస్తున్నారు. వాళ్ళు ఆకాశం బూడిద రంగులోకి మారినట్టుగాగమనించారు.

ప్రతాపరుద్రుడు సభలో సింహాసనంపై ఆశీనుడయ్యాడు. అతని ముఖం గంభీరంగా ఉన్నా, లోలోపల ఆలోచనల అలజడి రేగుతూనే ఉంది. ఎందుకంటే ఉత్తర దిక్కు నుంచి వచ్చే వార్తలు ఏవీ శుభప్రదంగా లేవు.

అప్పుడే ఒక దూత వేగంగా లోపలికి ప్రవేశించి, “మహారాజా! దేవగిరి మీద దాడి జరిగింది. మాలిక్ కాఫూర్ సేనలు దక్షిణ దిశగా కదులుతున్నాయి. అతడు అలౌద్దీన్ ఖిల్జీ ఆజ్ఞతో వస్తున్నాడు!”అని తెలిపాడు.

సభలో ఒక్కసారిగా గుసగుసలు, “యుద్ధం తప్పదు మహారాజా!” ఉద్రిక్తతంగా అన్నాడు సేనాధిపతి.

అప్పుడు యుగంధరుడు నెమ్మదిగా ముందుకు వచ్చాడు. అతని కళ్ళలో భయం లేదు.కానీ దీర్ఘాలోచన ఉంది.

“మహారాజా...వాళ్లు యుద్ధానికి మాత్రమే రావడంలేదు. అంతులేని సంపదల కోసం వస్తున్నారు. మనం యుద్ధం చేస్తే గెలవవచ్చు... కానీ వాళ్లు తిరిగి వస్తారు. మళ్ళీ మళ్ళీ వస్తారు. మరింత బలంతో వస్తారు.”అన్నాడు ప్రశాంతంగా

ప్రతాపరుద్రుడు అతన్ని నిశితంగా చూస్తూ, “అయితే మీసలహా ఏమిటి?” అని అన్నాడు.

యుగంధరుడు ఒక క్షణం నిశ్శబ్దంగా మారి, ఊపిరి పీల్చుకొని , “మహారాజా వాళ్ల కత్తిని కాదు...వాళ్ల మనసులను ఓడించాలి.”అన్నాడు సాలోచనగా

“అంటే” వివరించాడు యుగంధరుడు

కొన్ని రోజుల తర్వాత.... ఏటురునాగారం అడవులు.శత్రు సైన్యం అక్కడికి చేరింది. చుట్టూ అతి దట్టమైన అడవి. మార్గాలు స్పష్టంగా లేవు. రాత్రి పడింది.

ఆ రాత్రి....ఆ అడవి ఒక వింత రూపం ధరించింది.

# చిరంజీవులు



చెట్ల మధ్య వందల దీపాలు మెరుస్తున్నాయి. దూరం నుంచి యుద్ధ శబ్దాలు వినిపిస్తున్నాయి. గుర్రాల డెక్కలకప్పుళ్ళు..ఏనుగులఘీంకారాలు,రణభేరి నినాదాలు... కత్తుల ఘలఘలలు ... కానీ ఎక్కడా ఒక ప్రతాపరుద్రుని సైనికుడు కనిపించడు.

అదే సమయంలో...ఆహారం, నీటి సరఫరా ఆగిపోయింది. మార్గాలు మూసుకుపోయాయి. అడవి వాళ్లను చుట్టేసింది.

శత్రు సైన్యంలో భయం మొదలైంది.

“ఇది ఏ రకమైన యుద్ధం?” ఒక సైనికుడు వణికిపోయాడు.

“మనకు కనిపించని శత్రువు!”

అలా మూడు...నాలుగు...ఐదు...ఆరు..ఏడు రోజులు సాగింది. శత్రువుల ఆత్మవిశ్వాసం కూలిపోయింది.

చివరకు మాలిక్ కాఫూర్ తన సేనాధికారులతో, “మనకు ఈ భూమి తెలియదు. కనిపించని శత్రువుతో పోరాడలేం. మన లక్ష్యం సంపద... ప్రాణాలు కాదు.” అన్నాడు.

కొన్ని రోజుల తర్వాత....ఓరుగల్లు సభలో ఒక దూత నిలబడ్డాడు.

“మీరు సుల్తాను ఆధీనాన్ని అంగీకరిస్తే యుద్ధం ఆగుతుంది. బంగారం కప్పంగా ఇవ్వాలి. అయితేనే మీ రాజ్యం నిలుస్తుంది.”

సేనాధిపతి కోపంతో ఊగిపోతూ, “అది అవమానం!”అన్నాడు.

కానీ యుగంధరుడు ప్రశాంతంగా, “వాళ్లు మనల్ని ఓడించలేదు మహారాజా. వాళ్లు భయపడ్డారు. ఇది మన గెలుపు. ఈ ఒప్పందం...వాళ్లకు విజయం కాదు... మనకుచిక్కిన సమయం.” అన్నాడు.

కొన్ని క్షణాల తర్వాత....ప్రతాపరుద్రుడు తల ఊపాడు.

అలా యుద్ధం లేకుండా ఒక ఒప్పందం కుదిరింది. కాకతీయ రాజ్యం నిలిచింది.

కానీ ఉత్తర దిక్కు ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదు.

కాలం గడిచింది.

ఢిల్లీ సింహాసనంపై మార్పులువచ్చాయి. ఒకవైపు పన్నుల ఒత్తిడి పెరిగింది. సంబంధాలు జటిలమయ్యాయి.

అవి ముహమ్మద్ బిన్ తుగ్లక్ ఆజ్ఞతో మళ్ళీ శత్రు సైన్యం విరుచుకు పడింది. అవి దక్షిణ దిశగా కదిలాయి. ఓరుగల్లు ముట్టడిలో పడింది.అయితే ఈసారి వచ్చిన సైన్యం మాత్రం భిన్నంగా, భారీగా, క్రమబద్ధంగా, నిర్దాక్షిణ్యంగా ఉంది.

ఈసారి అడవి వ్యూహం పనిచేయలేదు. శత్రువు సిద్ధ పడివచ్చాడు.

ముట్టడి నెలలుకొద్ది సాగింది.

కోటలో ఆహారం తగ్గింది. ప్రజల్లో ఆందోళన పెరిగింది.

ఒక రాత్రియుగంధరుడు రాజును కలిసి, “ఇంకా కొంతకాలం నిలబడగలం మహారాజా,” అన్నాడు.

ప్రతాపరుద్రుడు నెమ్మదిగా, “ప్రజలు?” అని అన్నాడు.

ఆ ఒక్క ప్రశ్నయుగంధరుడిని మౌనంలోకి నెట్టింది.

మరుసటి రోజు కోట ద్వారాలు తెరుచుకున్నాయి.

ప్రతాపరుద్రుడు బయటికి వచ్చాడు. అతన్ని శత్రు సైన్యం బంధించింది.

యుగంధరుడు దూరం నుంచి చూస్తున్నాడు. అతని హృదయం మండుతోంది...కానీ అతను ఆవేశపడ లేదు.. ఎందుకంటే అతనికి తెలుసు...ఇది ముగింపు కాదు అని.

ఆ రాత్రి అతను ఒక నిర్ణయం తీసుకున్నాడు.

కొన్ని వారాల తర్వాత....

ఉత్తర దిశలో ప్రయాణిస్తున్న శిబిరంలో ఒక సాధారణ వ్యాపారి కనిపించాడు. అతడే యుగంధరుడు.

అతను అక్కడి పరిస్థితులను బాగా ఆకళింపు చేసుకున్నాడు. అక్కడిరక్షకులైనసైన్యం బలహీనతలు తెలుసుకున్నాడు. శిబిరపు అలవాట్లు నేర్చుకున్నాడు.

చివరకుఒక రాత్రి, అతనుకలవాలి అనుకున్న ఖైదు గదికి

# చిరంజీవులు



చేరుకున్నాడు.

చీకటిలో గొలుసులతో కూర్చున్న రాజును చూసి మెల్లగా. "మహారాజా..."అన్నాడు

ప్రతాపరుద్రుడు కళ్ళు తెరిచాడు.

"యుగంధరా..."

"మిమ్మల్ని తీసుకెళ్తాను."

"ఎలా?" అన్నాడు రాజు.

యుగంధరుడు, "వాళ్ల బలాన్ని కాదు... వాళ్ల భయాన్ని ఉపయోగించుకుందాం"సమాధానమిచ్చాడు.

మరుసటి రోజుశిబిరంలో "వ్యాధి! ప్రమాదకర వ్యాధి!" మన కారాగారాన్ని అంటుకుంది అన్న ఒక వార్త అక్కడ పొక్కింది.

కొంతమంది సైనికులు ఒక్కసారిగా కుప్పకూలారు. అయితే అధి వ్యాధి వల్ల కాదు...యుగంధరుడు ముందుగానే ఇచ్చిన మందుల వల్ల....

భయం దావానలం లా వ్యాపించింది.

భటులు కారాగారపు దరిదాపులకు రావడానికి భయపడ్డారు.

ఆ గందరగోళంలో, "ఇదేమంచి సమయం మహారాజా!"అంటూ యుగంధరుడు రాజుగారి గొలుసులు తెంపాడు.

వాళ్లు నిశ్శబ్దంగా బయటికి కదిలారు.

కానీ ద్వారం దగ్గర ఒకకొందరు భటులు చూసారు. "ఎవరు అక్కడ?!"అంటూ మీద పడ్డారు.

ప్రతాపరుద్రుడు అక్కడి భటులను మెరుపు వేగంతో తన కత్తికి అర్పించాడు.

"పదండి మహారాజా!" అంటూ వేగంగా యుగందరుడు కదిలాడు.

సైన్యం వెంట పడింది.వర్షం మొదలైంది. దట్టమైన చీకటి అలుముకుంది.

కత్తులు ఢీకొన్నాయి. కొన్ని క్షణాల తర్వాత....నిశ్శబ్దం. వాళ్ళు కోట దాటారు. అక్కడ బయట గుర్రాలు సిద్ధంగా ఉన్నాయి. వాళ్లు దక్షిణ దిశగా దూసుకుపోయారు.

కొన్ని రోజుల తర్వాత ....దూరంగా ఓరుగల్లు గోపురం కనిపించింది.

కానీ రాజు ముఖంలో ఆనందం లేదు. "మళ్లీ యుద్ధం తప్పదు ," అన్నాడు.

యుగంధరుడు మౌనంగా ఉన్నాడు.

చివరకు ప్రతాపరుద్రుడు నెమ్మదిగా, "రాజ్యం కోసం కొన్నిసార్లు రాజు అవసరం ఉండదు... కానీ రాజ్యం ఉండాలి." అన్నాడు. ఆ మాటలు గాలిలో నిలిచిపోయాయి.

1323లో కాకతీయులు ఓడిపోయారని... ఓరుగల్లు ఢిల్లీ సుల్తానుల చేతిలో పడిపోయిందని...చరిత్ర చెబుతుంది.

కానీ ఆ కోట గోడలు ఇంకో కథ చెబుతాయి....

యుద్ధంలో కత్తి గెలుస్తుంది... కానీ కాలాన్ని జయించేది బుద్ధి.

యుగంధరుడు ఒక యోధుడు కాదు...ఒక వ్యూహకర్త.

అతను యుద్ధాన్ని గెలవలేదు... కానీ తన రాజ్యానికి గౌరవాన్ని నిలబెట్టాడు.

**కుంతి(కె.కౌండిన్యతిలక్)**

## అక్బర్-బీర్బల్ కథలు



# అసలు దొంగ ఎవరు..?

. అక్బర్ బాద్ షా రాజ్యంలో ఒకధనవంతుడు ఉండేవాడు. అతని పనివాడు ఒక రోజు దొంగతనం చేసి, నగలు, రొక్కం తీసుకుని పారిపోయాడు.

కొన్ని రోజులయ్యాక, ఒక సారి ధనవంతుడు బజారులో తన పనివాడిని తిరుగుతూ చూసాడు. ఆ పనివాడు కూడ ధనవంతుడిని చూసాడు. యెక్కడా పారిపోవడానికి దారిలేదని గ్రహించి, వెంటనే ఆ ధనవంతుడిని గట్టిగా పట్టేసుకున్నాడు.

"దుర్మార్గుడా! దొరికావు! ఇప్పుడెలా పారిపోతావు? దొంగతనం చేస్తే వదిలేస్తాను అనుకున్నావా? నా నగలు, రొక్కం తిరిగి ఇవ్వు!" అని అరవడం మొదలుపెట్టాడు.

ధనవంతుడు నిర్ఘాంత పోయాడు. "నేను దొంగతనం చేయడం యేమిటి, వెంటనే నా సొమ్ము నాకు ఇవ్వకపోతే నిన్ను రాజ భటులకు పట్టిస్తాను!" అని గొడవపడ సాగాడు.

బజారులోని కొందరు పెద్దమనుషులు ఇద్దరిని బీర్బల్ దగ్గరకి న్యాయం కోసం తీసుకు వెళ్ళారు.

బీర్బల్ యెదురుకుండా ఇద్దరు వారి వారి కథలను మళ్ళీ చెప్పారు.

బీర్బల్ వెంటనే ఒక భటుడిని పిలిచి, "ఇద్దరిని ఒక కిటికీ దగ్గిరకి తీసుకెళ్ళి అందులోంచి తలలను బయట పెట్టమను" అన్నాడు.

ఇద్దరు కిటికి బయట తలలు పెట్టాక, బీర్బల్, "ఇప్పుడు పనివాడి తల నరికేయి!" అని ఆదేశించాడు.

ఈ మాట వినంగానే అసలు పనివాడు ఖంగారుగా తన తల లోపలకు లాగేసాడు. ఇలా బయటపడిపోయాడు.

ఇలా బీర్బల్ మళ్ళీ అతని చాకుచక్యం ప్రదర్శించుకున్నాడు.

★★★



# నెహ్రూ సైన్స్ సెంటర్, బొంబాయి

నెహ్రూ సైన్స్ సెంటర్ (NSC) భారతదేశంలో అతిపెద్ద ఇంటరాక్టివ్ సైన్స్ సెంటర్. ఇది ముంబైలోని వర్లీలో ఉంది . ఈ కేంద్రానికి భారతదేశపు మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పేరు పెట్టారు. 1977లో, ఈ కేంద్రం 'లైట్ అండ్ సైట్' ప్రదర్శనతో ప్రారంభమైంది, ఆ తర్వాత 1979లో ఒక సైన్స్ పార్క్ నిర్మించబడింది. 1985 నవంబర్ 11న అప్పటి భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దీనిని ప్రజల కోసం ప్రారంభించారు.

నెహ్రూ సైన్స్ సెంటర్, వర్లి అరవైల దశాబ్దం చివరలో ఒక సైన్స్ & టెక్నాలజీ మ్యూజియంగా రూపుదిద్దుకున్న నెహ్రూ సైన్స్ సెంటర్, 1977లో, ఇటువంటి ప్రజా సంస్థలలోని ప్రపంచ పోకడలకు అనుగుణంగా, భారతదేశంలోనే అతిపెద్ద ఇంటరాక్టివ్ సైన్స్ సెంటర్‌గా తుది రూపు సంతరించుకుంది. ఈ కేంద్రం 1977లో తన మొదటి పాక్షిక-శాశ్వత ప్రదర్శన 'లైట్ & సైట్'ను ప్రారంభించింది. ఆ తర్వాత, అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా 1979లో ప్రపంచంలోనే మొట్టమొదటి సైన్స్ పార్క్‌ను ప్రారంభించింది. 1985 నవంబర్ 11న, పూర్తిస్థాయి సైన్స్ సెంటర్‌ను ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అధికారికంగా ప్రజల కోసం ప్రారంభించారు .

దేశంలోనే అతి పెద్ద సైన్స్ సెంటర్ అయిన నెహ్రూ సైన్స్ సెంటర్‌లో, రకరకాల మొక్కలు, చెట్లు మరియు పొదలతో కూడిన 8 ఎకరాల (32,000 చదరపు మీటర్లు ) విస్తారమైన సైన్స్ పార్క్ ఉంది. ఈ పార్కులో శక్తి, ధ్వని, గతిశాస్త్రం, యాంత్రిక శాస్త్రం, రవాణా మొదలైన అంశాలపై 500కు పైగా ప్రత్యక్ష మరియు ఇంటరాక్టివ్ సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. విశిష్టమైన వాస్తుశిల్పం కలిగిన ఎన్ఎస్‌సి భవనంలో, వివిధ అంశాలపై అనేక శాశ్వత సైన్స్ ప్రదర్శనలు ఉన్నాయి.

ముంబైలోని నెహ్రూ సైన్స్ సెంటర్ యొక్క మాతృసంస్థ అయిన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ (NCSM), దేశవ్యాప్తంగా ఉన్న తన 25 సైన్స్ సెంటర్లు / మ్యూజియమ్‌లతో, ఉన్నత నాణ్యత గల సైన్స్ ప్రదర్శనలు మరియు ఇతర సంబంధిత విద్యా కార్యక్రమాలు మరియు కార్యకలాపాలను భావన చేయడానికి, రూపకల్పన చేయడానికి, అభివృద్ధి చేయడానికి మరియు నిర్వహించడానికి ఉత్తమమైన మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం గల మానవ వనరులను కలిగి ఉంది.

NCSMలోని నాలుగు జాతీయ స్థాయి సైన్స్ మ్యూజియంలలో ఈ కేంద్రం ఒకటి. ఇది పశ్చిమ జోన్

ప్రధాన కార్యాలయంగా పనిచేస్తూ, తన పరిధిలో నాగ్‌పూర్, కాలికట్, భోపాల్, ధరంపూర్ మరియు గోవాలోని ఐదు సైన్స్ కేంద్రాలతో భారతదేశంలోని పశ్చిమ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తోంది. తన కార్యకలాపాలలో భాగంగా, ఈ కేంద్రం ముఖ్యంగా సామాన్య ప్రజలు మరియు విద్యార్థుల ప్రయోజనం కోసం క్రమం తప్పకుండా విస్తృతమైన సైన్స్ విద్యా కార్యక్రమాలు, కార్యకలాపాలు మరియు పోటీలను నిర్వహిస్తుంది. విజ్ఞానశాస్త్రం మరియు సాంకేతికతలోని వివిధ అంశాలపై ఆధారపడిన 500కు పైగా ప్రత్యక్ష మరియు ఇంటరాక్టివ్ సైన్స్ ప్రదర్శనలు ఉన్నాయి, మరియు ఇక్కడ విజ్ఞానశాస్త్రం మరియు సాంకేతికతకు సంబంధించిన కొన్ని చారిత్రక కళాఖండాల సేకరణ కూడా ఉంది. ఈ కేంద్రంలో 3D సైన్స్ షో కూడా నిర్వహించబడుతుంది.

ఎన్ఎస్‌సి దాని విలక్షణమైన ఆకారానికి ప్రసిద్ధి చెందింది. అరవైల దశాబ్దం చివరలో ఒక సైన్స్ & టెక్నాలజీ మ్యూజియంగా రూపుదిద్దుకున్న నెహ్రూ సైన్స్ సెంటర్, ఇటువంటి ప్రజా సంస్థలలోని ప్రపంచ పోకడలకు అనుగుణంగా 1977లో భారతదేశపు అతిపెద్ద ఇంటరాక్టివ్ సైన్స్ సెంటర్‌గా తుది రూపు సంతరించుకుంది. ఈ కేంద్రం 1977లో తన మొదటి పాక్షిక-శాశ్వత ప్రదర్శన 'లైట్ & సైట్'ను ప్రారంభించింది. ఆ తర్వాత, అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా 1979లో ప్రపంచంలోనే మొట్టమొదటి సైన్స్ పార్క్‌ను ప్రారంభించింది. ఈ పూర్తిస్థాయి సైన్స్ సెంటర్‌ను ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 1985 నవంబర్ 11న ప్రజల కోసం అధికారికంగా ప్రారంభించారు.ముంబైలోని నెహ్రూ సైన్స్ సెంటర్ యొక్క మాతృసంస్థ అయిన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ (NCSM), దేశవ్యాప్తంగా ఉన్న తన 29 సైన్స్ సెంటర్లు / మ్యూజియమ్‌లతో, ఉన్నత నాణ్యత గల సైన్స్ ప్రదర్శనలు మరియు ఇతర సంబంధిత విద్యా కార్యక్రమాలు మరియు కార్యకలాపాలను భావన చేయడానికి, రూపకల్పన చేయడానికి, అభివృద్ధి చేయడానికి మరియు నిర్వహించడానికి ఉత్తమమైన మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం గల మానవ వనరులను కలిగి ఉంది.

★★★





# వికట కవి

చిన్నప్పటినుంచి రామలింగం వట్టి చిలిపివాడు. ప్రతివాళ్లనీ పేర్లు పెట్టేవాడు. అతనికి నదురు బెదురు ఏకోశానా ఉండేది కాదు. తనకు నచ్చనిదాన్ని వెక్కిరించుటంలో మొనగాడు.

ఒకరోజున రామలింగం వీధిలో ఆడుకొంటూవున్నాడు. ఒక యోగి ఆ దారిని పోతూ అతన్ని చూచాడు. రామలింగం రూపురేఖల్లోనూ, అతని మాటల్లోనూ యోగికి తెలివితేటలు కనిపించాయి. వెంటనే ఆయన రామలింగాన్ని దగ్గిరకు పిలిచి శక్తి మంత్రం ఉపదేశించి యిలా చెప్పాడు:

"నాయనా! ఈ మంత్రం వెయ్యిసార్లు కాళికాదేవి గుడిలో జపిస్తే, దేవి నీకు ప్రత్యక్ష మౌతుంది. వెయ్యి తలలతో కనిపిస్తుంది. నీవు భయపడగూడదు. అప్పుడు దేవి మెచ్చి నీవు కోరుకొన్న వరం ఇస్తుంది," అని చెప్పి యోగి వెళ్లి పోయాడు.

ఒక మంచిరోజు వచ్చిందాకా ఆగి, ఆనాటి అర్ధరాత్రిపూట రామలింగం ఒంటరిగా కాళికాదేవి గుడికి వెళ్లి యోగి చెప్పిన మంత్రం వెయ్యిసార్లు జపించాడు. కాళికాదేవి వెంటనే వేయి తలలతో ప్రత్యక్షమైంది. రామలింగం భయపడలేదు. అతనికి ఏమితోచిందో ఏమో ఫక్కున నవ్వాడు.

దేవి రామలింగాన్ని "ఎందుకు అబ్బాయీ, నవ్వుతా?"వని అడిగింది.


"మీరు కోపగించుకోమంటే మనవి చేసుకొంటాను," అన్నాడు జంకు గొంకూ లేకుండా రామలింగం,

దేవి సరేనన్నది. రామలింగం అప్పుడు చెప్పాడు:-

"అమ్మా! మాకు ఒకటే ముక్కు, కాని రెండుచేతులున్నాయి. ఎప్పుడన్నా జలుబు చేస్తే ఈ ఒకముక్కు చీదుకోటానికే రెండుచేతులు చాలటంలేదు. ఇక మీకా వెయ్యితలలు. కర్మంజాలక జలుబుచేస్తే ఆ వెయ్యిముక్కులు చీదుకోటానికి ఈ రెండుచేతులు ఎలా చాలుతాయా అని నవ్వు వచ్చింది."

# తెనాలిరామకృష్ణ కథలు

దేవికూడా అతనిమాటకు నవ్వి – “నాయనా, నన్నుచూచి నవ్వినవాడివి ఇక నువ్వు ఎవరిని చూచి నవ్వవు గనుక. నీవు తప్పకుండా వికటకవి వవుతావు,” అంది.



రామలింగం నమస్కరించి “తల్లీ ఎటుతిప్పి చదివినా చెడనిమాట వరంగా ఇచ్చావు. ఇంతకంటే నాకు ఏమికావాలి,” అన్నాడు.

★కాళిక అతని తెలివితేటలకు మెచ్చుకొన్నది. ‘వికటకవి’ అనే మాట ఎటు తిప్పిచదివినా మారేది ఏమి ఉంది> దేవి సంతోషించి మరొక వరంకూడా అతనికి ఇచ్చింది. “నీవు రాజాస్థానంలో విదూషకుడ వవుతావు. అంతే కాదు. నీలాగా పద్యం కూర్చటం మరొకరికి చేతకాదు.” అని ఆశీర్వదించింది.★★★★



## ఆర్థిక శాస్త్రం



# పిల్లలకు డబ్బు విలువ నేర్పు దాం

'శ్రమ ' అంటే ఏమిటి ?

పార్వతి, చొక్కా కుట్టింది కదా? అది ఒక 'పని'. 'పని' నే శ్రమ అనవచ్చు. అది కుట్టు పని. లేదా, కుట్టు శ్రమ. ఈ కుట్టు శ్రమ వల్ల, మనం తొడుక్కునే రక రకాల దుస్తులు తయారవుతాయి.

'కుర్చీ' ని చేస్తే, అది వడ్రంగం పని. లేదా, వడ్రంగం శ్రమ. ఈ శ్రమ వల్ల, కుర్చీలూ, బెంచీలూ, మంచాలూ వంటి చెక్క వస్తువులు తయారవుతాయి.

మొక్కల్ని పెంచితే, అది వ్యవసాయ శ్రమ. దాని వల్ల, మొక్కలూ చెట్లూ పెరిగి, కాయలూ, పళ్ళూ, ధాన్యాలూ వస్తాయి.

అన్నమూ కూరలూ వండితే, అది వంట శ్రమ. దాని వల్ల, తినే పదార్థాలన్నీ తయా రవుతాయి.

అంటే, మనం వాడుకోవడానికి ఏ వస్తువు కావాలన్నా, దాని కోసం కావలసిన శ్రమ జరగాలి. ఒక్క శ్రమే కాదు, బోలెడు శ్రమలు జరగాలి.

'చొక్కా' తయారవ్వాలంటే, కుట్టు పని, బట్ట మీద జరగాలి కదా? అంటే చొక్కా కన్నా ముందు 'బట్ట' వుండాలి. బట్ట వుండాలంటే, దాని కన్నా ముందు I' దారం' వుండాలి. దారం వుండాలంటే, దాని కన్నా ముందు, 'దూది (పత్తి )' వుండాలి. దూది వుండాలంటే, దాని కన్నా ముందు, దూది మొక్కల్ని (పత్తి మొక్కల్ని) పెంచే పని జరగాలి. పత్తి మొక్కల్ని పెంచా లంటే, దాని కన్నా ముందు 'భూమి' వుండాలి. కానీ భూమిని మనం తయారు చెయ్యనక్కరలేదు. ప్రకృతిలో అది మన కాళ్ళ కింద సిద్ధంగానే వుంది. దాని మీద ఏ పని కావాలన్నా చేసుకోవచ్చు. ఇళ్ళు కట్టుకోవచ్చు. పంటలు పండించుకోవచ్చు. మనకు పత్తి మొక్కలు కావాలంటే, భూమిలో రాళ్ళూ రప్పలూ లేకుండా చేసి, భూమిని దున్ని, పత్తి విత్తనాలు పాతి, ఆ మొక్కల్ని పెంచుకోవచ్చు.

అంటే, మనకు చొక్కా కావాలంటే, ఆ పని, భూమిలో పత్తి మొక్కల్ని పెంచడం దగ్గర్నించీ ప్రారంభం కావాలన్నమాట! మొదట పత్తిని పండిస్తే, ఆ పత్తిని దారంగా వడికితే, ఆ దారాన్ని బట్టగా నేస్తే, ఆ బట్టని చొక్కాగా కుడితే, అన్ని పనులు చేస్తే, చొక్కా తయారవుతుంది.

చొక్కాకి ముడి పదార్థం బట్ట కాబట్టి, బట్ట తయారయ్యే వరకూ జరిగే వెనకటి పనులన్నీ ముడి పదార్థానికి

# ఆర్థిక శాస్త్రం



సంబంధించిన పనులు.

అయితే, చొక్కా తయారవ్వాలంటే, ముడి పదార్థం ఒక్కటే చాలదు కదా? సూదీ, కత్తెరా లాంటి కొన్ని పనిముట్లు కూడా కావాలి కదా? ఆ పనిముట్లని తయారు చేసే పనులన్నీ కూడా అప్పటికే జరిగి, ఆ పనిముట్లు కూడా తయారై సిద్ధంగా వుండాలి.

అంటే, ఒక శ్రమ కొత్తగా జరగాలంటే, అంతకు ముందే అనేక శ్రమలు జరిగి వుంటాయి అన్నమాట!

'పత్తి' దగ్గర నించి మళ్ళీ చూద్దాం. పత్తి మొక్క పెరగడానికి కారణం 'విత్తనం' ఒక్కటే కాదు. భూమి సారం, సూర్యరశ్మీ, నీరూ, గాలీ, వంటి వాటి వల్ల పత్తి తయా రవుతుంది. వాటిలో ఏది లేకపోయినా మొక్క మొలవదు, పెరగదు. కానీ వాటిని ముడి పదార్థాలు అనలేము. 'ముడి పదార్థాలు' అంటే, అవి, శ్రమతో తయా రైనవై వుండాలి. గాలీ, నీరూ, సూర్యరశ్మీ, భూమి సారం ఇవేవీ శ్రమతో తయా రయ్యేవి కావు. ( భూమి సారం, నీరూ శ్రమ ద్వారా వచ్చే సందర్భాలూ వుంటాయి. అప్పుడు కూడా అవి ముడి పదార్థాలు కాలేవు. అవి, చెట్టు నిత్యమూ జీవించ I డానికి అవసరమయ్యే ఆహారాలు. )

ఆ రకంగా, పత్తి తయారవుతుంది.తర్వాత, పత్తితో దారం తయారైనప్పుడు, పత్తి – ముడి పదార్థం. దారం – కొత్త వస్తువు.

దారంతో బట్ట తయారైనప్పుడు, దారం ముడి పదార్థం. బట్ట – కొత్త వస్తువు.

బట్టతో, చొక్కా తయారైనప్పుడు, బట్ట ముడి పదార్థం. చొక్కా కొత్త వస్తువు.

ఇక చొక్కాతో, ఇంకో కొత్త వస్తువు తయారయ్యేదేమీ వుండదు.

కానీ, ఆ చొక్కాయే, మాసిపోయినప్పు డల్లా, అది మొదట ముడి పదార్థం గానూ, దాన్ని ఉతికినప్పుడల్లా అదే కొత్త వస్తువు గానూ, ఇటూ అటూ మారుతూ వుంటుంది.

ఉతికిన బట్టల మీద ఇస్త్రీ పని జరిగితే, ఇస్త్రీ జరగక ముందు వున్న బట్టలు – ముడి పదార్థాలు. ఇస్త్రీ జరిగిన తర్వాత వున్న బట్టలు ఆ శ్రమ ద్వారా బయటపడ్డ కొత్త వస్తువులు.

ఒక శ్రమ కొత్తగా జరగాలంటే, అంతకు ముందే ఎన్నో శ్రమల ద్వారా తయారైన ముడి పదార్థాలూ, పనిముట్లూ, సహాయక పదార్థాలూ, సిద్ధంగా వుండాలి. కానీ, కొన్ని శ్రమలు జరగడానికి ముడి పదార్థాలు అక్కరలేదు. కొన్ని శ్రమల్లో సహాయక పదా ర్థాలు అక్కరలేదు. కానీ పనిముట్లు అయితే, అన్ని శ్రమలకూ కావాలి.

ఈ విషయాలు ఇంత వివరంగా ఎందుకు చూడాలంటే, వెనకటి కాలంలో, అప్పటి పెద్ద పెద్ద మేధావులకు కూడా, ఏది ముడి పదార్థమో, ఏది పనిముట్టో, దేని పాత్ర ఏమిటో, తెలిసేది కాదు. ఇప్ప టికీ చాలా మంది, ఈ విషయాల్ని సరిగా పట్టించుకోరు. అందుకే మనం ఈ విష యాలు సరిగా నేర్చుకోవాలి. మనం, వెన కటి వాళ్ళ కన్నా ఎక్కువ విషయాలు | తెలిసిన వాళ్ళం అవ్వాలి.

★★★★

# హ్యూమనాయిడ్ ఫైటర్ రోబో

సాధారణంగా వస్తువులను ఎత్తడానికి లేదా పనులు చేయడానికి ఉపయోగించే రోబోలకు భిన్నంగా, అక్కడ ప్రదర్శనకు ఉంచిన ఒక రోబో ప్రొఫెషనల్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్‌లా ప్రవర్తించింది. అది గాల్లోకి లేస్తూ కిక్స్ ఇస్తూ, పంచ్‌లు విసురుతూ అక్కడున్న వారిపై దాడికి తెగబడటంతో జనాలు తీవ్ర భయాందోళనలకు గురై పరుగులు తీశారు. ఈ ఊహించని అటాక్ కారణంగా కొందరికి స్వల్ప గాయాలైనట్లు ఈ కథనం పేర్కొంది సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన రోబో (Robo) మూవీ మనం చేసే సాధారణంగా వస్తువులను ఎత్తడానికి లేదా పనులు చేయడానికి ఉపయోగించే రోబోలకు భిన్నంగా, అక్కడ ప్రదర్శనకు ఉంచిన ఒక రోబో ప్రొఫెషనల్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్‌లా ప్రవర్తించింది. అది గాల్లోకి లేస్తూ కిక్స్ ఇస్తూ, పంచ్‌లు విసురుతూ అక్కడున్న వారిపై దాడికి తెగబడటంతో జనాలు తీవ్ర భయాందోళనలకు గురై పరుగులు తీశారు. ఈ ఊహించని అటాక్ కారణంగా కొందరికి స్వల్ప గాయాలైనట్లు ఈ కథనం పేర్కొంది ఉంటాం. క్లైమాక్స్లో హీరోయిన్ కోసం ఆ రోబో చేసిన రచ్చ మామూలుగా ఉండదు. తనను సృష్టించిన వారిని సైతం హతమార్చేందుకు అది వెనుకాడదు. అయితే, ప్రస్తుతం అచ్చం అలాంటి ఘటనే తాజాగా ఇండోనేషియాలో చోటుచేసుకుంది. హ్యూమనాయిడ్ రోబో ఎగ్జిబిషన్లో ఓ సంస్థకు చెందిన ప్రతినిధులు తమ రోబోను ప్రదర్శనకు ఉంచారు. ఈ క్రమంలోనే ఆ రోబో సాధారణంగా వస్తువులను ఎత్తడానికో, పనులు చేయడానికో వాడే రోబోలా కాకుండా.. ఏకంగా ఓ ప్రొఫెషనల్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ ప్రవర్తించింది. గాల్లోకి లేస్తూ కిక్స్ (Kicks) ఇస్తూ, పంచ్లు విసురుతూ అక్కడున్న వారిపై దాడికి తెగబడింది. ఈ ఊహించని అటాక్తో తీవ్ర భయాందోళనకు గురైన అక్కడి జనాలు ఒక్కసారిగా పరుగులు తీశారు. ఈ క్రమంలో కొందరికి స్వల్ప గాయాలైనట్లుగా తెలుస్తోంది.



# పెద్ద కథ





## అక్కా చెల్లెలు

ఒకూర్లో ఒక రైతు వుండేటోడు. ఆయనకు ఇద్దరు ఆడపిల్లలు. ఇద్దరికీ పెండ్లి చేసినాడు. పెద్దపిల్ల మొగుడేమో పెద్ద షావుకారు. చిన్నపిల్ల మొగుడేమో చిన్నరైతు. కొంతకాలానికి పెద్దపిల్లకు పదిమంది పిల్లలు పుట్టినారు. చిన్నపిల్లకేమో ఇద్దరు పుట్టినారు.
చిన్నపిల్ల ఆ ఇద్దరినే సాకలేక, వాళ్ళకు కడుపు నిండా అన్నం పెట్టలేక నానా అవస్థలు పడేది. ఆ యింట్లో, ఈ యింట్లో పనులు చేసి సంపాదిస్తా వుండేది. పెద్దపిల్లకు బాగా డబ్బుంది గదా. అందుకని దానికి చానా పొగరెక్కువ. చెల్లెల్ని చూడ్డానికి అస్సలు వచ్చేది గాదు. ఎప్పుడన్నా యాడన్నా దారిలో కనబడినా అస్సలు పలకరించేది కాదు.

కొంతకాలానికి పిల్లలు పెద్దగైనారు. పెద్దపిల్ల తన కొడుక్కి ఒక పెద్దింటి సంబంధం చూసింది. పెండ్లికి ఊరిలో అందర్నీ పిలిచింది గానీ చెల్లెల్ని మాత్రం పిలవలేదు. ఊర్లో అందరూ పెండ్లికి పోతావుంటే చిన్నపిల్ల వాళ్ళను "యాడికి పోతా వున్నారు" అనడిగింది. దానికి వాళ్ళు "అదిగూడా తెలీదా. మీ అక్క కొడుకు పెండ్లి. చానా గొప్పగా జరుగుతా వుంది. మేమంతా ఆడికే పోతా వున్నాం" అన్నారు.
అక్క పిలవకపోయినా చెల్లెలికి గూడా పెండ్లికి పోవాలనిపించింది. పిల్లల్ని పిల్చి "రేయ్... నేను మా అక్క కొడుకు పెండ్లికి పోతావున్నా వచ్చేటప్పుడు మాంచి మాంచి పిండి వంటలు తెస్తాలే" అని చెప్పి... వున్న చీరల్లో మంచిది, బాగా ఉతికినేది కట్టుకోని పెండ్లికి పోయింది. పెండ్లిలో అక్క వచ్చినోళ్ళందర్నీ పలకరిస్తా వుంది గానీ చెల్లెల్ని మాత్రం పలకరియ్యలేదు. చూసీ చూడనట్టుగా వుంది. చెల్లెలు బాధపడి అక్క దగ్గరకు పోయి "ఏందక్కా... నేనొచ్చి ఎంతసేపైంది. అందర్నీ పలకరిస్తా వున్నావు గానీ... సొంత చెల్లెల్ని నన్ను పలకరియ్యడం లేదు" అనింది.

దానికా పెద్దపిల్ల కోపంగా "అసలు నిన్నెవరు పిల్చినారే పెండ్లికి! నువ్వు నా చెల్లెలివని చెబితే అందరూ కిందామీదా పడి నవ్వుతారు. మా పనిమనుషులు కూడా నీకంటే బాగుంటారు. సరే ఎట్లాగూ వచ్చినావు గదా... అంట్లు తోమే మనిషి రాలేదు. పో... పోయి... ఆ పళ్ళాలన్నీ తోముపో" అనింది. చెల్లెలు కళ్ళ నిండా నీళ్ళు బెట్టుకోని అందరూ తిని పారేసిన ఎంగిలి పళ్ళాలన్నీ నున్నగా కడగసాగింది. పెండ్లికొచ్చినోళ్ళందరూ తినిపోయినారు గానీ... అక్క చెల్లెల్ని అన్నానికి కూడా పిలవలేదు. చిన్నపిల్ల అన్నీ నున్నగా తోమి మిగిలిపోయిన అన్నం, కూరలు పిల్లల కోసం మూటగట్టుకోని ఇంటికి బైలుదేరింది.

అంతలో అక్కొచ్చి ఏందే మూటగట్టుకోని పోతా వున్నావు అంటూ మూట విప్పి చూసి "ఇదంతా నీకెందుకే మా బరగొడ్లకు పనికొస్తాది" అంటూ అంతా తీస్కోని పోయి బరగొడ్ల ముందు గాట్లో పాడేసింది. పాపం... చిన్నపిల్లకు



# పెద్ద కథ

చానా బాధేసింది. ఏమీ మాట్లాడకుండా కళ్ళనీళ్ళు బెట్టుకోని గమ్మున ఇంటికి బైలుదేరింది. దారిలో వస్తా వుంటే ఒక పెద్దగుడి కనబడింది. లోపలున్న దేవతకు మొక్కుకోని కిందా మీదా పడి ఏడ్చింది. అది చూసి దేవత "పాపం ఈమెకు ఎంత కష్టమొచ్చిందో... ఏమో ఇట్లా బాధపడతా వుంది" అనుకోనింది. చిన్నపిల్ల గుడిబైట ఒక చచ్చిన పాము పడింటే దాన్ని ముక్కలు ముక్కలుగా కోసుకోని ఇంటికి తీస్కోని పోయింది. అది చూసి దేవత గూడా ఆమెంబడే బైలుదేరింది.

ఆమె ఇంటికి పోగానే పిల్లలందరూ చుట్టూ మూగి "అమా... అమా... మీ అక్క మా కోసం ఏం పంపిచ్చిందే" అనడిగినారు. దానికామె కండ్లనీళ్ళు లోన దాచి పెట్టుకోని నవ్వుతా "రేయ్... మీ కోసం మా అక్క మంచి మంచి చాప ముక్కలు ఇచ్చింది. కొంచమాగండి తిందురుగానీ" అంటూ పాము ముక్కలు గిన్నెలో ఏసి కూర చేసింది.

దేవత ఆమెంబడే ఇంటికొచ్చింది గదా... ఇదంతా పైనుంచి చూసింది. ఆమెకు చానా జాలేసింది. వెంటనే గిన్నెలోని పాము ముక్కలన్నీ వజ్రాలు, రత్నాలు, మణులు, మాణిక్యాలుగా మార్చేసింది. చిన్నపిల్లకు అదంతా తెలీదు గదా. ఆమె పిల్లలందర్నీ వరుసగా కూచోబెట్టి కళ్ళనీళ్ళు వత్తుకుంటా గిన్నెలో నుండి గంటెతో కూర అందరి పళ్ళాల్లోనూ వేసింది. చూస్తే ఇంగేముంది. పాము ముక్కలు లేవు. ధగధగా మెరుస్తా వజ్రాలు, రత్నాలు, మణులు, మాణిక్యాలు పడినాయి. అందరూ ఆచ్చర్యపోయినారు. చిన్నపిల్ల ఆనందంతో అవన్నీ అమ్ముకోని ఏడంతస్తుల మేడ కట్టుకోని, పదిమంది దాసీలను పెట్టుకోని హాయిగా వుండసాగింది. ఒకరోజు ఆమె కొడుక్కి పెండ్లి చేయాలని బంగారు పట్టుచీర కట్టుకోని ఊర్లో అందర్నీ పిలుస్తా అక్కను గూడా పిల్చింది. ఆమె కట్టుకున్న చీర చూసి దీనికి ఇంత డబ్బెక్కన్నించి వచ్చిందబ్బా అని పెద్దపిల్ల ఆచ్చర్యపోయింది. పెండ్లికి పోయింది. ఏడంతస్తుల భవనం, దాసదాసీలు అన్నీ చూసి ఆచ్చర్యపోయింది. అక్కను చూస్తానే చెల్లెలు ఉరుక్కుంటా వచ్చి అక్కను ఇంట్లోకి పిల్చుకోనొచ్చింది. బంగారు తూగుటుయ్యాల మీద కూచోబెట్టి ఊపుతా ప్రేమగా తినుబండారాలన్నీ పెట్టింది. అవి తింటూ అక్క "ఇదంతా నీకెలా వచ్చిందే" అనడిగింది. చెల్లెలు జరిగినదంతా పూసగుచ్చినట్టు వివరించింది. .

అట్లాగా అని పెద్ద పిల్ల అడవికి పోయింది. ఆడ గుడి కనబడింది. దేవతకు మొక్కుకోని యాడైనా చచ్చిన పాము కనబడుతుందేమోనని వెదికింది. యాడా కనబల్లేదు. ఆఖరికి ఒక పెద్దపుట్టలో ఒక నాగుపాము కనబడింది. కట్టె తీస్కోనొచ్చి దాన్ని చంపి ముక్కలు ముక్కలు కోసుకోని ఇంటికి తీస్కోని పోయింది. దాన్ని బాగా కూరొండి తినింది. అంతే... విషమెక్కి అక్కడి కక్కడే కాలూ చేయీ చచ్చు పడి పోయినాయి

**-డా.ఎం.హరికిషన్**

# మెదడుకు మేత-1

## పొడుపు కథలు :

1.చారల చారల పాము చక్క చక్కని పాము నూతిలోని పాము నున్ననైన పాము

2.సూర్యుడు చూడని గంగ చాకలి ఉతకని మడుగు

## కనుక్కోండి చూడడం :

ఎన్ని మొఖాలు

ఉన్నాయో చెప్పండి ?



## కొంటె ప్రశ్నలు :

1. మనకు అర్థం కాకుండా భద్రంగా దాచుకునేది ఏది?

2. నోరు లేకపోయినా కరిచేవి ఏవి?



# మహా భారతం



## మహా భారతం - కర్ణుడు

### కర్ణుడు

మహాభారతంలో కర్ణుడు అనేక ముఖ్యమైన విజయాలు సాధించిన ఒక నైపుణ్యం గల, పరాక్రమవంతుడైన యోధుడిగా చిత్రీకరించబడ్డాడు . అతని ముఖ్య విజయాలలో ఒకటి, కళింగ యువరాణి స్వయంవరం సమయంలో మగధ శక్తివంతమైన రాజు అయిన జరాసంధుడిని ఓడించడం. జరాసంధుడి బలం మరియు కీర్తి ఉన్నప్పటికీ, కర్ణుడు విజయం సాధించాడు మరియు గౌరవ సూచకంగా, ఓడిపోయిన పాలకుడు అతనికి మాలిని రాజ్యాన్ని బహుమతిగా ఇచ్చాడు. అదనంగా, దుర్యోధనుడి సైనిక దండయాత్రల సమయంలో కర్ణుడు కీలక పాత్ర పోషించాడు, ద్రుపద మరియు భగ్గదత్తుడి వంటి వివిధ రాజులను విజయవంతంగా ఓడించి కౌరవ రాజ్యాన్ని విస్తరించాడు.

కర్ణుడు తన పరిమితులను బయట పెట్టే ముఖ్యమైన ఓటములను కూడా ఎదుర్కొన్నాడు. ద్రోణునికి గురుదక్షిణగా ప్రారంభించిన ద్రుపదునిపై దండయాత్రలో , కర్ణుడు మరియు కౌరవులు ద్రుపదుని సైన్యాలను ఓడించలేకపోయారు. చివరికి అర్జునుడే ద్రుపదుడిని పట్టుకోవడంలో విజయం సాధించాడు. పాండవుల రాజసూయ యజ్ఞం సమయంలో మరో ముఖ్యమైన ఓటమి ఎదురైంది, కర్ణుడు భీమునితో సంధికి నిరాకరించడంతో అది ప్రత్యక్ష ఘర్షణకు దారితీసింది. కర్ణుడు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ, అతని దివ్య కవచం మరియు కుండలాలు అతని మరణాన్ని నివారించడంతో, భీముడు చివరికి అతన్ని ఓడించాడు . పాండవుల వనవాస సమయంలో జరిగిన గంధర్వ ఘట్టంలో, యుద్ధంలో ఓడిపోయిన తర్వాత కౌరవులను గంధర్వ రాజు చిత్రసేనుడు బంధించడంతో కర్ణుడు యుద్ధం నుండి పారిపోయాడు .

కర్ణుడికి , పాండవులకు, ముఖ్యంగా అర్జునుడికి మధ్య సంబంధాలు శత్రుత్వంతో ఉండేవి. క్రీడలు మరియు నైపుణ్య పోటీలలో అర్జునుడికి కర్ణుడే ప్రధాన ప్రత్యర్థి అని మహాభారతం పేర్కొంటుంది. యుద్ధ క్రీడల పోటీలలో, అర్జునుడు మరియు కర్ణుడు తరచుగా సమానంగా ఉండేవారు, అయినప్పటికీ, తనను తాను గొప్పగా చెప్పుకునే శైలిలో కర్ణుడు ఒకసారి, "అర్జునుడు సాధించిన ఏ ఘనకార్యాన్నైనా తాను చేసి చూపిస్తానని, అదీ

# మహా భారతం

ఇంకా గొప్పగా చేస్తానని" ప్రకటించాడని మెక్‌గ్రాత్ పేర్కొన్నాడు.

ద్రౌపది తన భర్తను ఎన్నుకోవలసిన స్వయంవర పోటీలో , అర్జునుడు మరియు కర్ణుడు ఇద్దరూ హాజరవుతారు. అయితే, అర్జునుడు మరియు అతని సోదరులు భిక్షాటన చేసే బ్రాహ్మణుల వేషంలో ఉంటారు. దుర్యోధనుడు వారిని చంపడానికి వివిధ పథకాలను ఉపయోగించినందున, వారు అరణ్యవాసంలో ఈ తప్పుడు గుర్తింపును ఉపయోగిస్తారు. వారు నిద్రిస్తున్నప్పుడు, పాండవుల కోసం దుర్యోధనుడు ప్రత్యేకంగా నిర్మించిన లక్క ఇంటిని అడవితో పాటు తగలబెట్టడం కూడా ఆ పథకాలలో ఒకటి. కర్ణుని భాగస్వామ్యానికి సంబంధించి కొన్ని భేదాభిప్రాయాలు ఉన్నాయి. కొన్ని కథనాల ప్రకారం ద్రౌపది సూతుడు అయినందున కర్ణుడిని వివాహం చేసుకోవడానికి నిరాకరిస్తుంది , అయితే మరికొన్ని కథనాలలో అతను "వెంట్రుకవాసి తేడాతో" విల్లును ఎక్కుపెట్టడంలో విఫలమయ్యాడని వర్ణించబడింది. చివరికి, అర్జునుడు ఆ పనిలో విజయం సాధిస్తాడు, అయితే కర్ణుడు ఈ పోటీ క్షత్రియులకు మాత్రమేనని , "ఇప్పుడే విల్లు ఎక్కుపెట్టిన సన్యాసి" వంటి బ్రాహ్మణులు క్షత్రియ వధువైన ద్రౌపది కోసం పోటీ పడకూడదని అభ్యంతరం వ్యక్తం చేస్తాడు. దుర్యోధనుడు అతనికి మద్దతు ఇస్తాడు. అక్కడ గుమిగూడిన క్షత్రియులు కూడా కోపంగా కర్ణుడికి మద్దతు ఇస్తారు, ఎందుకంటే వారు వర్ణాల కలయికకు (ఇక్కడ, బ్రాహ్మణ-క్షత్రియ వివాహానికి) వ్యతిరేకంగా ఉన్నారు. అర్జునుడు తన ప్రశాంతతను కాపాడుకుంటూ, తన నిజ స్వరూపాన్ని దాచిపెడుతూ, తాను "పోరాడే బ్రాహ్మణుడిని" అని పట్టుబడతాడు. అర్జునుడి విజయాలు మరియు ప్రశాంతత ద్రౌపది హృదయాన్ని గెలుచుకుంటాయి. ద్రౌపది అర్జునుడిని ఎత్తుకుని అతనికి పూలమాల వేస్తుంది, ఇది మారువేషంలో ఉన్న బ్రాహ్మణుడైన అర్జునుడిని వివాహం చేసుకోవడానికి ఆమె ఎంచుకున్నట్లు సూచిస్తుంది. ద్రౌపది స్వయంవర పోటీ సమయంలో, అందమైన ద్రౌపదిని వివాహం చేసుకున్నందుకు అర్జునుడిపై కర్ణుడు ప్రారంభించిన వర్ణ వివక్ష మరియు మాటల దూషణలు, అతను కేవలం ఒక సూతపుత్రుడు (రథసారథి కుమారుడు) అని కోపంతో ఉన్న భీముడు మరియు ఇతరులు గుర్తుచేయడం ద్వారా అతన్ని చాలాసార్లు వెంటాడతాయి . ఆ తర్వాత ద్రౌపది కూడా కర్ణుడిని ఎప్పటికీ ఇష్టపడదు.

రాజ్యాభిషేక మహోత్సవంలో జరిగిన పురాణ ప్రసిద్ధ జూదపు పోటీలో కర్ణుడు పాండవులతో పోరాడి వారిని నిందిస్తాడు. అక్కడ, కర్ణుడు ద్రౌపదిని అవమానించడానికి అత్యంత నీచమైన పదాలను ఉపయోగిస్తాడు, ఇది వారి వారి యుద్ధ పరాక్రమం గురించిన వివాదం నుండి పాండవులకు కర్ణుడిపై ఉన్న ద్వేషాన్ని మరింత భావోద్వేగ స్థాయికి తీసుకువెళుతుంది. ఇతిహాసంలోని ఈ భాగాలలో పాండవులు, ముఖ్యంగా అర్జునుడు, కర్ణుడిని చంపడానికి బహిరంగంగా ప్రతిజ్ఞ చేస్తారు. కర్ణుడు కూడా మాటలతో ప్రతిస్పందిస్తాడు, అర్జునుడి మరణం చాలా సమీపంలో ఉందని, "అర్జునుడు చంపబడే వరకు నేను అతని పాదాలు కడగను" అని పేర్కొంటాడు.

కర్ణుడు తన కోపం మరియు ఆవేశపూరిత ప్రవర్తన గురించి గర్వపడడు. తరువాత, కృష్ణునితో ఉన్న ప్రశాంతమైన క్షణంలో , మరియు తన ప్రాణస్నేహితుడైన దుర్యోధనునితో , ద్రౌపదిని మరియు పాండవులను అవమానించడం తన తప్పని కర్ణుడు ఒప్పుకుంటాడు; తన గత కర్మలే తనను వెంటాడుతున్నాయని మరియు అదే తన వ్యక్తిగత బాధకు మూలమని అతను చెబుతాడు.

అతని జీవసంబంధమైన తల్లిని కనుగొనడం

మహాభారతంలోని 5వ పుస్తకం కర్ణుడు తన పుట్టుక గురించి సమాచారాన్ని తెలుసుకున్న రెండు సమావేశాలను వివరిస్తుంది. మొదటి సమావేశం కృష్ణుడితో, రెండవది అతని కన్నతల్లి కుంతి అతన్ని మొదటిసారి కలవడానికి వచ్చినప్పుడు.

హింసను, యుద్ధాన్ని నివారించే రాయబారిగా కృష్ణుడు కర్ణుడిని సమీపిస్తాడు. " వేదాలు మరియు ధర్మశాస్త్రాలలోని సూక్ష్మత " తెలిసినందుకు కృష్ణుడు కర్ణుడిని ప్రశంసించడంతో ప్రారంభిస్తాడు. ఆ తర్వాత, కొనసాగుతున్న హింస మరియు యుద్ధాల చక్రాన్ని అంతం చేయడానికి అతని మద్దతును అభ్యర్థిస్తాడు. కుంతి అతని కన్నతల్లి అని, పాండవులు అతని సవతి సోదరులని కృష్ణుడు కర్ణుడికి చెబుతాడు. మెక్‌గ్రాత్ ప్రకారం, , కృష్ణుడు ఇలా అంటాడు, "చట్టం ప్రకారం, కర్ణుడిని పాండవులలో పెద్దవాడిగా పరిగణించాలి", ఈ సమాచారాన్ని ఉపయోగించి అతను రాజు కాగలడు.



# మహా భారతం

తన తల్లి కుంతితో ఉన్న సంబంధం ద్వారా, కృష్ణుడి పక్షాన ఉన్న వృష్ణులందరూ కూడా అతన్ని గుర్తించి, అతనికి సామంతులుగా ఉంటారు, అతను అందరిపై అధికారం గల చక్రవర్తి కాగలడు. అతను సింహాసనంపై కూర్చున్నప్పుడు యుధిష్ఠిరుడు అతనికి విసనకర్ర పట్టుకుంటాడు, భీముడు గొడుగు పట్టుకుంటాడు, మరియు పాండవుల ఉమ్మడి భార్య అయిన ద్రౌపది కూడా అతన్ని వివాహం చేసుకోవచ్చని కృష్ణుడు అంటాడు. కొంతకాలం తర్వాత, కర్ణుడు పాండవ సోదరులలో పెద్దవాడు అనే తన హోదాను ఉపయోగించుకుని, యుద్ధాన్ని ముగించి ప్రపంచాన్ని పరిపాలిస్తే.

కర్ణుడు ఆ ప్రతిపాదనను తిరస్కరించాడు. తాను కుంతికి జన్మించినప్పటికీ, రథసారథి భార్య అయిన "రాధే తనకు ప్రేమను, పోషణను ఇచ్చిందని", అందువల్ల ఆమెయే తన నిజమైన తల్లి అని కర్ణుడు బదులిచ్చాడు. అదేవిధంగా, అధిరథుడు తన నిజమైన తండ్రి అని అతనికి "శాస్త్రాల వల్ల కాదు" ప్రేమ, ఆప్యాయతల వల్లనే తెలుసు. అతనికి అప్పటికే వివాహమైందని, ఇద్దరు కుమారులు, ఇప్పుడు మనవళ్లు కూడా ఉన్నారని, ఇదంతా తన తండ్రి అధిరథుడు తన వైవాహిక జీవితంలో స్థిరపడటానికి సహాయం చేయడం వల్లే సాధ్యమైందని కర్ణుడు అంటాడు. కర్ణుని ప్రకారం, జీవితంలో అత్యంత ముఖ్యమైనవి "ప్రేమ బంధాలే" కానీ ప్రపంచంపై అధికారం కాదు. అతను ఎవరికీ ద్రోహం చేయడు, తనను ప్రేమించే వారికి, పదమూడేళ్లుగా తాను విధేయతతో ఉన్న తన స్నేహితుడు దుర్యోధనుడితో సహా, విశ్వాసపాత్రుడిగా ఉంటాడు. "రక్త సంబంధాలు" ముఖ్యం కాదు, కాలక్రమేణా ఒక వ్యక్తి మనతో ఎలా ప్రవర్తిస్తాడనేదే ముఖ్యం. అతను దుర్యోధనుడికి వాగ్దానం చేశాడు, దాన్ని నిలబెట్టుకుంటాడు. అర్జునుడితో పోరాడటం అతని కర్తవ్యం.

అప్పుడు కృష్ణుడు కుంతి వద్దకు వెళ్లి, కర్ణుడిని కలవమని, అతను తన మొదటి కుమారుడని మరియు పాండవులు అతని సోదరులని అతనికి చెప్పమని కోరాడు. కర్ణుడికి మరియు ఆమె మిగిలిన ఐదుగురు కుమారులకు మధ్య ఎంచుకోవలసిన బాధ్యతను కృష్ణుడు ఆమెకే వదిలేశాడు. అప్పుడు కుంతి కర్ణుడిని కలవడానికి వెళ్లి, అతను ప్రార్థన చేస్తుండగా చూస్తుంది. ఆమె వేచి ఉంటుంది. సూర్యునికి తన ప్రార్థనలు ముగించుకున్న తరువాత, కర్ణుడు తన వయోజన జీవితంలో మొదటిసారిగా కుంతిని కలుస్తాడు. అతను ఆమెకు నమస్కరిస్తాడు (ఆమె తన కన్నతల్లి అని అతనికి అప్పటికే తెలుసు). అతను చేతులు జోడించి , తనను తాను రాధా మరియు అధిరథుల కుమారుడిగా పరిచయం చేసుకుని, ఆమె రాక ఉద్దేశ్యం గురించి అడుగుతాడు. అప్పుడు కుంతి అతను తన మొదటి కుమారుడని ఒప్పుకుంటుంది. సూర్యుడు కూడా ప్రత్యక్షమై కుంతి చెప్పిన కథను ధృవీకరించి, ఆమెను అనుసరించమని సూచిస్తాడు. తాను మొదటి కుమారుడే అయినప్పటికీ, ఆమె నుండి మొదటి కుమారుడిగా లభించాల్సిన ఆప్యాయత లేదా శ్రద్ధను తాను ఎప్పుడూ పొందలేదని కర్ణుడు అంటాడు. "నువ్వు నన్ను విడిచిపెట్టావు," అని కర్ణుడు కుంతితో అంటాడు, "ఏ శత్రువు కూడా తనకు చేయలేని విధంగా నువ్వు నన్ను నాశనం చేశావు". కానీ అప్పటికే చాలా ఆలస్యమైపోయింది. తనను పెంచిన తల్లిదండ్రులను తాను ప్రేమిస్తున్నానని, వారు కూడా తనను ప్రేమిస్తున్నారని, తన జీవితకాల సంబంధాలకు తాను విశ్వాసపాత్రుడిగా ఉంటానని అతను పునరుద్ఘాటిస్తాడు. గౌరవం, ఆప్యాయత ఇచ్చేవారిని ఎవరూ విడిచిపెట్టకూడదని ఈ మహాభారత శ్లోకాలలో కర్ణుడు అంటాడు. యుద్ధ తీవ్రత కొనసాగుతుంది మరియు అతను అర్జునుడిని చంపాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. తన మిగతా నలుగురు సవతి సోదరులలో ఎవరినీ చంపనని కర్ణుడు కుంతికి వాగ్దానం చేశాడు, కానీ "అర్జునుడు లేదా నేను" చనిపోతాము మరియు ఆమె తన జీవితాంతం చెప్పుకున్నట్లే తనకు ఐదుగురు కుమారులు ఉన్నారని చెప్పుకోవచ్చు.

ఈ పరిణామాల తరువాత మరియు కర్ణుని జీవిత ఎంపికల గురించి ఆలోచించిన తరువాత, దైవిక కృష్ణుడు, అలాగే మహాభారతంలోని అనేక మంది వీరులు, వ్యక్తిగతంగా మరియు అతని మరణానంతరం, కర్ణుడిని సత్పురుషుడు (అక్షరాలా "నిజమైన, నిజాయితీగల, మంచి మనిషి") మరియు " ధర్మాన్ని అర్థం చేసుకుని, సమర్థించే వారిలో ఉత్తముడు " అని గౌరవిస్తారు.

(ఇంకా ఉంది )

# మెదడుకు మేత – 1

ఈ లెక్కల లెక్క తెల్చేయండి ......

## మెదడుకు మేత

రెండు సంఖ్యలు హోరాహోరీగా పోట్లాడుకుంటున్నాయి. వీరిని గమనిస్తున్న మరొక సంఖ్య ఇలా అన్నది.

"ఎందుకు మీకీ గొడవ. నేను మీ తలలపై కూర్చున్నానో మీ ఇద్దరూ సమానమైపోతారు జాగ్రత్త!" పోట్లాట ఆగిపోయింది. మరి ఈ గొడవ తీర్చిన ఆ సంఖ్య ఎవరో కనుక్కోండి చూద్దాం?

## మెదడుకు మేత

ఒక గుంపులో
ఒక నల్ల కోడి,
రెండు నల్ల మేకలు,
మూడు తెల్ల బాతులు,
నాలుగు తెల్ల గొర్రెలు
ఉన్నాయి.
ఎన్ని జంతువులు
తమ రంగు నలుపు
అని చెప్పగలవు.?


# Vocabulary for Kids



Apple


Ball


Cat


Dog


Egg


Fish


Goat


Hat


Ice


Juice


Kite


Lion


Milk


Nest


Orange


Pen


Quilt


Rain


Sun


Tree

# ముల్లా నసీరుద్దీన్ కథలు





## పెద్ద చేప చిన్న చేప

ఒకప్పుడు ఒక పెద్దపండితుడు అక్షెహీర్ నగరానికి వచ్చాడు. అతను ఆకలిమీద ఉండి, మంచి పూటకూళ్ల ఇంటికోసం అనుకోకుండా ముల్లా నస్రుద్దీన్నే అడిగాడు. ముల్లా ఫలానా చోటయితే తిండి బాగుంటుందని సూచించాడు. తోడు ఒకరు ఉంటే, మాట్లాడుతూ తినవచ్చునని పండితుడు ముల్లాను కూడా తనతో భోజనానికి రమ్మన్నాడు. ముల్లా ఆనందంగా అతని వెంట వెళ్లాడు. అక్కడికి వెళ్లి వాళ్లు తినడానికి తాజాగా ఏముందని అడిగారు. అప్పుడే తెచ్చిన చేపలున్నాయని అంగడి అతను అన్నాడు.

'సరే! మాకు రెండుచేపలు తెచ్చిపెట్టమ'న్నారు వీళ్లిద్దరూ.

కొంతసేపటితర్వాత వాళ్లముందు పళ్లెంలో రెండు వండిన చేపలను తెచ్చిపెట్టారు. అయితే అందులో ఒకటి బాగా చిన్నదిగా ఉంది. నిస్సంకోచంగా ముల్లా పెద్దచేపను. తీసి తన పళ్లెంలో వేసుకున్నాడు.

పండితుడు ఒక్కసారి ఆశ్చర్యంగా ముల్లావేపు చూసి అతను చేసిన పని మర్యాద కాదని చెప్ప ప్రయత్నించాడు. ముల్లా అతను చెప్పిన నీతులు, మర్యాదలు అన్నీ నిశ్శబ్దంగా విన్నాడు. పండితుడు కొంతసేపటికి నోరుమూసుకున్నాడు.

అప్పుడు ముల్లా అతడిని 'మీరయితే ఏం చేసి ఉండేవారు?' అంటూ ప్రశ్నించాడు.

'నేను మర్యాదగల మనిషిని, చిన్న చేపను నేను తీసుకుని పెద్దది మీకు ఇచ్చిఉండేవాడిని' అన్నాడు పండితుడు.

'నేను చేసిందీ అదేగదా! ఇదుగో మీ చిన్నచేప' అంటూ అతని కంచంలో చిన్నచేపను ఉంచాడు ముల్లా.

★★★

## కథ



# ఐసరబజ్జి పుల్లయ్య

అనగనగా ఒక పూరు. ఆ వూళ్ళో పుల్లయ్య, లక్ష్మమ్మ అనే భార్యాభర్తలుండేవారు. పుల్లయ్యకు తెలివితక్కువ. ఆకలెక్కువ' అని చుట్టుపక్కల వాళ్ళు ఎగతాళి పట్టించేవారు. అయినా లక్ష్మమ్మ సర్దుకొనిపోయేది. మొగుణ్ణి తన దారిలో పెట్టుకొని కాలం గడుపుతుండేది.

ఇలా వుంటే ఒక రోజు పుల్లయ్య అత్తగారింటికి పొయ్యాడు. ఆ కాలంలో బస్సులు, రైళ్ళు లేవు. కాలినడకనే పోవల్సి వచ్చేది, పుల్లయ్య సద్దిమూట గట్టుకొని నడిచి అత్తగారించికి చేరాడు.

'అల్లుడు వచ్చారుగదా అని అత్తగారు మర్యాదలు చేసింది. కుడుములు

చేసి పెట్టింది. పుల్లయ్యకు కుడుములు భలే రుచిగా అచ్చించాయి. కురుముల్లో బెల్లం, నెయ్యి కలిపి తింటూ వుంటే మరింత తినాలనిపించింది. అయితే అత్తగారు ఏమనుకొంటుందో ఏమో! అల్లుడి బెట్టుపోదూ? అందుకని ఎలాగో ఒకలాగున కొండను బిగపట్టాడు.

అయినా పుల్లయ్యను కుడుముల మీద నుంచి మనసు వెనక్కు రావడంలేదు. ఇంటికెళ్ళాక భార్యచేత కుడుములు చేయించుకొని తింటాంటే అని సరిపెట్టుకొన్నాడు..

ఇపటికి బయలుదేరాడు.

బయలుదేరేటప్పుడు అత్తగార్ని తనకు వంటి పెట్టిన వంటకం ఏమిటో పేరు చెప్పమని అడిగాడు. అవిడ కుడుములు' అని చెప్పింది. 'వీటిని వండటం నా భార్యకు వచ్చా' అని అడిగాడు. 'అదెంత భాగ్యం నాయనా! నా కూతురు కుడుములు నాకంటే బాగా చేస్తుంది' అని చెప్పింది. అత్తగారు.

"ముందే మందమతి, పైగా మతిమరుపు' ఇదిగదా పుల్లయ్య వ్యవహారం. అందువల్ల ఎక్కడ మరిచిపోతానో అని కుడుములు, కుడుములు' అని మాటిమాటికి నోట్లో అనుకొంటూ వడవసాగాడు. ఎప్పుడెప్పుడు ఇంటికి చేరతామా, పెళ్ళాం చెవిలో ఈ 'కుడుములు' అనే మాట వేద్దామా అని పుల్లయ్యకు భలే తొందరగా వుంది. ఇలా నడుస్తుంటే దారిలో ఒక కాలువ ఎదురైంది. మంచి వయస్సులో వున్నాడుగా పుల్లయ్య దాన్ని ఎగిరి దూకాలనుకొన్నాడు. పందె ఎగగట్టి, మూతి బిగపట్టి ఒక్కసారి గట్టిగా గాలి పీల్చి 'బసరబజ్జీ' అని ఎగిరిదూకాడు.

అంతే పుల్లయ్య 'కుడుములు' మాట' మరచిపోయి 'ఐసరబజ్జీ'ని పట్టుకొన్నాడు. 'బసరబజ్జీ' అనుకొంటూ



ఇంటికి చేరచుకొన్నాడు.

వాళ్ళాయన వచ్చాడని లక్ష్మమ్మ సంబరపడింది. అమ్మగారింటి సంగతులు. చెపుతాడని ఉబలాటపడింది. కాళ్ళకు నీళ్ళిచ్చి మంచం మీద దుప్పటి పరిచింది..

తీరిగ్గా మంచం మీద కూమని పుల్లయ్య అత్తగారింటి సంగతులన్నీ చెప్పాడు. అత్తగారు ఎంత మంచిదోచెప్పాడు. తనకు ఎన్నెన్ని మర్యాదలు చేసిందో చెప్పాడు. ఇప్పటి దాకా వల్లెవేసిన 'బసరబజ్జీ' సంగతి చెప్పాడు. 'అవి భలే రుచిగా వున్నాయి. మీ అమ్మ దగ్గర నువ్వు నేర్చుకొని వుంటావుగదా! నాకు ఎలాగైనా జసరబజ్జీలు చేసిపెట్టు' అని తొందరపెట్టాడు.

'ఐసరబజ్జీ లేమిటయ్యా! ఈ మాట నేను వినలేదే. వీటిని వండటం నా చేతగాదే' అంటూ లక్ష్మమ్మ ముక్కు మీద వేలేసుకొనింది.

పుల్లయ్య వొప్పుకొంటాడా? 'మీ అమ్మ కంటే నువ్వే బాగా చేస్తావటగా' అని దబాయించాడు. 'ఎవరు చెప్పారయ్యా నీకు?' అంటే 'మీ అమ్మే చెప్పింది' అని ఎగిరిపడ్డాడు.

లక్ష్మమ్మకు ఏమీ పాలు పోలేదు. 'ఈ ఐసరబజ్జీలు నాకు తెలీదు మొర్రో' అని వేడుకొంది.

పుల్లయ్యకు ఎక్కడాలేని కోపం వచ్చేసింది. 'అమ్మ చేసిన వంటకం కూతురికి తెలీదా? దీనికి కళ్ళు నెత్తిమీది కెక్కాయి' అని చిర్రుబుర్రులాడాడు. ఎంత చిర్రుబుర్రులాడినా 'లక్ష్మమ్మ' నాకు తెలియదంటే తెలీదని నెత్తీ నోరూ బాదుకొంది.

పుల్లయ్య మూర్ఖుడు కదా! తిక్క రేగింది. పెళ్ళాం అబద్ధాలు చెపుతోందని, తనను తిక్కలవాణ్ణి చేస్తోందని ఒళ్ళు మండిపోయింది.

కర్ర తీసుకొన్నాడు. భార్యను చితకబాదాడు. పాపం లక్ష్మమ్మకు ఉత్త పుణ్యానికి ఒళ్ళంతా గాయాలయ్యాయి. వీపూ, కాళ్ళూ, చేతులూ వాచీపొయ్యాయి. కదుములు కట్టాయి.

చుట్టుపక్కల వారంతా చేరారు. పుల్లయ్యను చెడామడా తిట్టారు. కర్రతీసి దూరంగా పారేశారు. 'నీకేమొచ్చిందిరా రోగం. పెళ్ళాన్ని గొడ్డును బాదినట్టు బాదుతున్నావు? చూడు లక్ష్మమ్మకు ఒళ్ళంతా కుడుముల్లాగా ఎలాకందిపొయ్యిందో' అని మందలించారు.


పుల్లయ్యకు అప్పుడు చటుక్కున 'కుడుములు' గుర్తుకొచ్చాయి. 'కుడుములు వండిపెట్టమంటే వండలేద'ని దబాయించాడు. భార్య లబోదిబో మంటూ 'బసరబజ్జీలు వండమంటే చేతగాడంటిని, కుడుములని చెప్పి చావకపోతివి' అని ఎదురు తిరిగింది.


పొరుగువారు గట్టిగా అడిగేప్పటికి కథంతా తెలిసొచ్చింది. పుల్లయ్య తానెంత తెలివితక్కువవాడో తెలుసుకొని సిగ్గుతో తల వంచుకొన్నాడు.

పక్కరోజు లక్ష్మమ్మ కావల్సినన్ని ఐసరబజ్జీలు కాదు కాదు కుడుములు చేసి పెట్టింది. ఇద్దరూ కలిసి హాయిగా నవ్వుకొంటూ తిన్నారు. అప్పటి నుంచి పుల్లయ్యకు ఐసరబజ్జి పుల్లయ్య అని పేరు పడి పోయింది

★★★

# మెదడుకు మేత–2





# టక్కరి నక్క

అనగనగా ఒక నక్క నక్కంటే ఇక చెప్పాల్సిందేముంది? అది భలే టక్కరిది. ఎంత వాళ్ళనైనా సరే ఇంతలో బోల్తా గొట్టించేది.

ఒక రోజు అది అడవిలో తిరుగుతుండగా దానికొక ఏనుగు శవం కన్పించింది. ఇంకేముంది? నక్క ఎగిరి గంతేసింది. ఈ మధ్య దానికి ఏనుగు మాంసం ఎప్పుడూ చిక్కలేదు. ఏనుగంటే మాటలా? దాన్ని చంపడం సింహానికి తప్ప ఎవరికీ సాధ్యంకాదు. అటువంటి ఏనుగు అనుకోకుండా తనకు దక్కింది. అంతేనా? ఏనుగంటే చిన్నదిగాదు. చిన్న కొండంత వుంటుంది. కనీసం ఓ నెలరోజులైనా హాయిగా తినొచ్చు. నెలనాళ్ళు తిండికోసం వెతుక్కోనక్కరలేదు.

ఇలా ఇలా అనుకొంటూ, నోట్లో నీళ్ళు వూరుతుంటే నక్క ఏనుగు దగ్గరి కెళ్ళింది. చర్మాన్ని చీలుద్దామని చూచింది. అయితే ఏనుగు చర్మం చాలా మందం. చాలా గట్టి కదా. నక్కగోళ్ళేమో అంత వాడిగా లేవు. ఏం చెయ్యాలబ్బా అనుకొంటూ చూస్తూ కూచుంది.

ఇంతలో జరగరానిది జరిగింది. ఓ సింహం అటు వచ్చింది. నక్క గొంతులో వెలక్కాయపడ్డట్టయింది. 'ఈ సింహం ఏనుగుని వదిలి పెడుతుందా? పెట్టదు. పీకలదాకా మెక్కుతుంది. తర్వాత తన పెళ్ళాన్నీ, బిడ్డల్నీ తీసుకొచ్చి వాటికీ మేపుతుంది. ఇక తనకి వట్టి ఎముకలు తప్ప ఏమీ మిగలవు. సరే అయినా ఏదో ఒకటి చెయ్యాలి' అనుకొంది నక్క

సింహానికి ఎదురువెళ్ళి "మహారాజా! వచ్చారా! తమకోసమే ఎదురు చూస్తున్నాను. ఈ ఏనుగును బోల్తా కొట్టించి చంపాను. కానీ ఏనుగంటే రాజావారికిష్టమని తెలిసిందాన్ని కాబట్టి మీ కోసం ఎదురు చూస్తూ దీన్ని ఏ జంతువూ ఎంగిలి చెయ్యకుండా కాపలా కాస్తున్నాను. ఆరగించండి' అని ఎక్కడలేని గౌరవం వుట్టిపడేలా అనింది.

'నక్క ఏనుగును చంపడం. దాన్ని నేను తినడమా? ఎంత సిగ్గు చేటు' అనుకొంది సింహం. 'నక్కబావా! ఇది నీ సొమ్ము. నీ కష్టార్జితం. ఇది నీకే దక్కడం న్యాయం' అంటూ వెళ్ళిపోయింది.



# కథ

''హమ్మయ్య గండం గడిచింది' అని నక్క మళ్ళీ ఏనుగు చర్మాన్ని చీల్చడానికి కూర్చుంది. ఎంత చీల్చినా చీలితేగా, నక్క ఇలా తంటాలు పడుతుంటే పెద్దపులి ఒకటి ఎదురుగా వస్తోంది. 'చచ్చాంరా బాబూ. ఇది యమ తిండిపోతు. పైగా దీనికి గంపెడు సంసారం. ఒక్కముక్క కూడా నాకు మిగల్చదు' అనుకొంది నక్క. 'అయినా సింహాన్నే బురిడీ కొట్టించిన నాకు పులి ఒకలెక్కా అనుకొని "రా పులిబావా రా! ఎంతైనా నువ్వు అదృష్టజాతకుడివి. ఇప్పుడే సింహం ఈ ఏనుగుని చంపి స్నానానికి వెళ్ళింది. వచ్చేదాకా ఏ పులీ దీన్ని తాకకుండా చూడమని నన్ను కాపలా పెట్టింది. అయినా ఈ పాడు సింహానికి పులులంటే చచ్చేంత కోపం ఎందుకనో? పులిని తలచుకొంటేనే ఒంటికాలు మీద లేస్తోంది. ఇంతకు ముందు ఇలానే సింహం ఓ ఏనుగును చంపి స్నానానికెళితే ఒకపులి వచ్చి ఏనుగు మెదడుకాస్తా తినేసిందట గదా!" అని రాగాలు తీస్తూ చెప్పింది.

పులికి పై ప్రాణాలు పైనే పొయ్యాయి. "అవును తాను ఎంతైనా అదృష్టజాతకుడే. ఒక్క నిమిషం ముందు వచ్చివుటే ఏమై ఉండేది? సింహం చేతిలో కుక్కచావు చావల్సి వచ్చేది. ఇప్పుడైనా ఈ నక్క చెప్పబట్టి సరిపొయ్యింది. లేకపోతే ఈ ఏనుగును తినబోయి సింహం నోట్లో పడేదాన్ని "అనుకొని ఒకే పరుగు లంచించుకొంది. దాని పరుగు చూసి నక్క నవ్వు ఆపుకోలేకపొయ్యింది.

మళ్ళీ ఏనుగును చీల్చడానికి పూనుకొని ఏనుగు చర్మాన్ని పీకింది నక్క ఎంత లాగినా చర్మం చీలితేగా శ్రమ తప్ప ఫలితం దక్కడంలేదు. ఈసారి ఎవరు వస్తారోనని అనుమానంగా అటూ ఇటూ చూసింది. అనుకొన్నంత పని జరగనే జరిగింది. అల్లంత దూరం నుంచి ఓ చిరుతపులి వస్తోంది.

చిరుతపులి చారలచారల తోలు చూస్తేనే నక్కకు చచ్చేంత భయం పైగా చిరుతపులి మహా కోపిష్టి ఏ మాటా చెప్పేదాకా వినదు. భలే దుడుకు. ఏం చెయ్యాలి?' అనుకొంటుండగానే జొల్లు కార్చుకుంటూ చిరుత రానేవచ్చేసింది. నక్క తక్కువ తినిందా! ఓ ఉపాయం పన్నింది. 'చిరుతగోళ్ళు, కోరలు చాలా వాడిగా వుంటాయి. దానిచేత ఏనుగు చర్మాన్ని చీల్చిస్తే తొందరగా తినచ్చు' అనుకొంది.

"చిరుతబావా! రారా! సమయానికి వచ్చావు. ఈ ఏనుగును సింహం చంపి నన్నుకాపలా పెట్టింది. స్నానానికి వెళ్ళి వస్తానంది. ఏమైనా అది రావడానికి గంటయినా పడుతుంది. ఇంతలో ఆ పక్క కొంచెం లాగించెయ్, అడిగితే నేనేదో చెపుతాగా. కాపలా కాసినందుకు నాకు భాగం పెట్టిందిలే. అది నీకిస్తా అంతే. ఎంతైనా నువ్వు నాకు కావల్సిన వాడివి. పైగా పాపం ఆకలితో వున్నట్టున్నావు" అంది.

చిరుతకు ఏనుగు మాంసమంటే నోరూరుతోంది. సింహమంటే గుండెల్లో గుభేలుమంటోంది.

"ఆ పాపిష్టి సింహంతో పనిగాదు. అనుమానం వచ్చి వెనక్కి వచ్చినా వస్తుంది. బతికుంటే బలుసాకు తినొచ్చు. నాకంత అదృష్టం లేదులే నక్కబావా" అని చిరుత వాపోయింది.

"ఏం ఫరవాలేదు చిరుతా! నేను కాపలా వుంటాగా, కానీయ్, ఇదిగో నేనీ రాయిమీద ఎక్కి చూస్తుంటా. సింహం వచ్చే దారి నాకు తెలుసుగా, కన్పించగానే అరుస్తా. బొక్కిందే దక్కింది అనుకొని పరుగెత్తు" అని భరోసా యిచ్చింది నక్క

చిరుత ఆకల్ని చంపుకోలేకపొయ్యింది. ఏనుగు దగ్గరికొచ్చి వాసన చూసింది. తర్వాత రంగంలోకి దిగింది. వాడిగోళ్ళతో, కోరలతో చర్మాన్ని చీల్చింది. ఇక నోరు పెట్టబోతోంది. అంతే సింహం వచ్చేసింది. వచ్చేసింది. అని నక్కగావుకేకలు పెట్టింది.

ఇక చెప్పేదేముంది? చిరుత క్షణం వుంటే వొట్టు. ఒంటికాలు మీదు దౌడుతీసి ఆమడదూరం పెరుగెత్తింది.

నక్క లక్షణంగా లొట్టలు వేస్తూ ఏనుగుని ఆరగించింది. ఒక్క రోజుగాదు నెలరోజులు పీకలదాకా ఆరగించింది.

★★★




# నిదానమే ప్రధానం

అనగనగా ఒక నగరం. ఆ నగరంలో ఒక మెంటల్ హాస్పిటల్. ఆ హాస్పిటల్లో ఉన్న కొంతమంది పేషెంట్లను "వాటర్ థెరపీ" ఇవ్వడానికి ఒక స్విమ్మింగ్ పూల్ దగ్గరికి తీసుకువెళ్లారు. అంతలోనే ఒక అతను తప్పించుకుని పరిగెత్తుకొచ్చి స్విమ్మింగ్ పూల్ లోకి దూకేశాడు. అది చూసిన మరో పేషెంట్ వాటర్ లోకి దూకి అతన్ని కాపాడింది. ఇది గమనించిన డాక్టర్స్ కాపాడిన ఆమెకు పిచ్చి తగ్గిపోయింది అని ఒక రోజంతా పరిశీలనలో ఉంచి మరుసటి రోజు ఉదయం ఆమె దగ్గరికి వెళ్లి ఆమెకు "మీకు రెండు విషయాలు చెప్పాలి" అని అన్నారు.

"ఒకటి మంచిది, మరొకటి చెడ్డది. మంచి విషయం ఏమిటంటే నిన్న మీరు చాలా సహజంగా ఆలోచించి ఒక పేషెంట్ ని కాపాడారు కదా, అందుకే మిమ్మల్ని డిశ్చార్జి చేస్తున్నాము, మీరు ఇంటికి వెళ్ళిపోవచ్చు"అని చెప్పారు. మరి రెండో విషయం ఏమిటంటే "నిన్న మీరు కాపాడిన వ్యక్తి ఈ రోజు ఉరి వేసుకుని చనిపోయారు" అని చెప్పారు. దానికి ఆమె "లేదు .. లేదు... అతను నిన్న వాటర్ లో తడిసిపోయాడు కదా, ఆరాలని నేనే అతన్ని అలా కట్టాను, అది ఉరి కాదు, అతను చచ్చిపోలేదు, మరి నేను ఇంటికి వెళ్ళిపోవచ్చా?" అని అడిగింది. కథలో నీతి ఏమిటంటే "త్వరపడి దేనిని నిర్ణయించరాదు, అది మంచి కావచ్చు లేదా చెడు కావచ్చు"...

**బండారు జ్ఞాన ప్రసాద్**

# సైన్స్ కథలు ..



## అయ్యగారి సాంబశివరావు

ఎ.యస్.రావు గా ప్రసిద్ధుడైన అయ్యగారి సాంబశివరావు (1914–2003) భారతదేశ అణు శాస్త్రవేత్త. హైదరాబాదు లోని ఈ.సి.ఐ.ఎల్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇండియా లిమిటెడ్) సంస్థ వ్యవస్థాపకుడు పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. ఈయన పేరు మీదుగానే హైదరాబాదులో ఈ.సి.ఐ.ఎల్ ఉద్యోగులు నివసించే కాలనీకి ఎ.యస్.రావు నగర్ గా నామకరణం చేశారు.

ఎ.యస్.రావు సెప్టెంబర్ 20, 1914 న పశ్చిమ గోదావరి జిల్లా మొగల్లులో జన్మించాడు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి విజ్ఞానశాస్త్రంలో మాస్టరు డిగ్రీ అందుకొని అక్కడే అధ్యాపకునిగా ఆరు సంవత్సరాల పాటు పరిశోధనలు చేశాడు. 1946లో సాంబశివరావు స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ చేయటానికి ప్రతిష్ఠాత్మక టాటా ఉపకార వేతనాలకు ఎన్నికైనాడు. 1947లో స్టాన్‌ఫర్డ్ నుండి ఇంజనీరింగు పట్టాపుచ్చుకొని భారతదేశము తిరిగివచ్చిన తర్వాత భారతదేశ అణుశక్తి విభాగములో అణు శాస్త్రవేత్తగా చేరాడు. అక్కడ హోమీ బాబా వంటి ప్రముఖులతో కలసి పనిచేశాడు. ఇతను 2003, అక్టోబర్ 31న మరణించాడు.

సాంబశివరావు హోమీ భాభా, విక్రం సారాభాయ్ లతో కలసి పనిచేశాడు. అతడు భారతదేశంలో గల యువ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారనే పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగించాడు. ఈ ముగ్గురు, మరికొంతమంది ప్రతిభావంతులలో ఒకరైన సూరి భగవంతం లతో కలసి ఒక ఎలక్ట్రానిక్స్ కమిటీ యేర్పాటు చేయబడింది. దీనిని “భాభా కమిటీ” అని అంటారు. ఇది పరిశ్రమల అభివృద్ధికి ఎలక్ట్రానిక్స్ అధ్యయనం భారతదేశంలో ఎలా ఉండాలో పరిపూర్ణ నివేదికను, సూచనలను అందజేసింది.

భాభా కమిటీ నివేదిక భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల అభివృద్ధికి మొదటి నమూనా అయింది. ఇది రావుగారి నమ్మకానికి, ప్రయోగాత్మక అనుభవాలకు గుర్తుగా ఉంది. ఈ నివేదిక ప్రాప్తికి భారత ప్రభుత్వం స్వంతంగా ఇసిఐయల్ అనే సంస్థను 1967 ఏప్రిల్ 11 లో స్థాపించింది. దీనికి ఛైర్మన్ గా విక్రం సారాభాయ్, మొదటి బోర్డు డైరక్టర్ రావు మేనేజింగ్ డైరక్టర్ గా వ్యవహరించాడు. మొదటి పది సంవత్సరాలలో రావు ఇసిఐయల్ కు చుక్కానిగా ఉండి ఉత్పత్తి సామర్థ్యాన్ని, వ్యాపారాన్ని, సహాయాన్ని, ఉపాధి సామర్థ్యాన్ని విశేషంగా పెంచారు. ఈ సంస్థలో రావు అనుభవాల వలన భారత



ప్రభుత్వం 1971 లో రావుగారిని ఎలక్ట్రానిక్స్ కమిషన్ లో ముఖ్య సభ్యునిగా నియమించింది.

డా. ఎ.ఎస్.రావు గారు ప్రతిభావంతుడైన శాస్త్రవేత్త, ఇంజనీరు, వ్యవస్థాపకుడు, నాయకుడు. స్వదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించడంలో, భారత అణు రియాక్టర్లను నియంత్రించు వ్యవస్థలను అభివృద్ధిచేయుటకు కాస్మిక్ కిరణాలపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్త. ఆయన ప్రసిద్ధ మానవతా వాది, సామ్యవాది. ఆయన మధ్య తరగతి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాడు. ఆయన కాలంలో సామాన్య ప్రజలకు మరుగుదొడ్లు కట్టించుటకు విశేషకృషి చేయడం అతనికికు ప్రజలపై ఉన్న అభిమానానికి గుర్తుగా చెప్పుకోవచ్చు.

డా.ఎ.ఎస్ రావు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేసి భారత దేశ ఖ్యాతిని పెంపొందించిన వ్యక్తి. అతను 31 అక్టోబర్, 2003 న మరణించాడు.

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) లో కాస్మిక్ కిరణాలపై పరిశోధనల్లో డాక్టర్ ఏఎస్‌రావు అద్భుత విజయం సాధించారు. ఆసియా ఖండంలోనే మొదటిసారిగా భారత్ రూపొందించిన అణు రియాక్టర్ అప్సరకు కంట్రోల్, మానిటరింగ్ పరికరాలను సమకూర్చారు. బార్క్‌లో ఎలక్ట్రానిక్స్ గ్రూప్‌కి డైరెక్టర్‌గా పనిచేసినపుడు డిజైన్, డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ అంశాల మీద పరిశోధనలు చేశారు. అప్పుడే స్వదేశీ పరిజ్ఞానంతో డిఫెన్స్, అణుశక్తిరంగాలకు ఎలక్ట్రానిక్స్ వ్యాప్తి చేయాల్సిన అవశ్యకత ఏర్పడింది. దీంతో కేంద్రం హోమి జే బాబా నేతృత్వంలో విక్రమ్ సారాభాయ్, భగవంతం, ఏఎస్‌రావు సభ్యులుగా ఎలక్ట్రానిక్స్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రతిపాదన నుంచి ఉద్భవించిందే ఈసీఐఎల్ సంస్థ.

హైదరాబాద్‌లో ఈసీఐఎల్ సంస్థ ఆవిర్భావానికి డాక్టర్ ఏఎస్‌రావు కృషి మరవలేనిది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, అణు శాస్త్రవేత్త హోమి జె. బాబాతో ఉన్న పరిచయాలతో 1967 ఏప్రిల్ 11న కాప్రాపట్టణం కుషాయిగూడలో ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ను స్థాపించి డాక్టర్ విక్రం సారాభాయ్ ఛైర్మన్‌గా, ఏఎస్‌రావు ఎండీగా వ్యవహరించారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నలుపు – తెలుపు టీవీలు, కంప్యూటర్‌లను రూపొందించారు. సంస్థ స్థాపనతో దేశంలోని అనేక ప్రాంతాల వారికి ఉద్యోగావకాశాలు లభించాయి. ప్రస్తుతం ఇందులో సుమారు 3వేల మంది పనిచేస్తున్నారు. విభిన్న రంగాలకు ఉత్పత్తులను అందజేస్తూ సంస్థ అగ్రస్థానంలో నిలుస్తోంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, చంద్రయాన్ 32మీటర్ డీఎస్ఎన్ యాంటీనా, బ్రహ్మోస్ మిసైల్ చెక్అవుట్ వెహికల్, అణువిద్యుత్ కంట్రోల్ సిస్టమ్స్, మేజర్ అట్మాస్ఫెరిక్ చెరెంకోవ్ ఎక్స్‌పెరిమెంట్ (మేస్) టెలిస్కోప్, నిషేధిత ప్రాంతాల్లో భద్రతకు రోడ్డు బ్లాకర్, ఎక్స్‌రే బ్యాగేజ్.. ఇలా రక్షణ, అంతరిక్షం తదితర రంగాలకు పలు ఉత్పత్తులను అందించింది.

★★★★

# నీతి చంద్రిక కథలు





ఆచార్య ఇరపని
మాధవి

## సింహం–ఒంటె కథ

మలయ పర్వతాల దగ్గర, 'దర్పసారం' అనే సింహం ఒకటి ఉండేది. ఒక కాకి, ఒక పులి, ఒక నక్క దానికి మంత్రులు. ఒకసారి ఆ మంత్రులు మూడూ అడవిలో తిరుగుతూండగా వాటికి ఒక ఒంటె కనబడ్డది. అవి దాని దగ్గరికి పోయి "నువ్వెవ్వరు? ఎక్కడినుండి వచ్చావు? నీ పేరేమిటి?" అని అడిగాయి.

అప్పుడు ఆ ఒంటె వాటికి తన కథను చెప్పుకున్నది– "వర్తకుడొకడు నామీద ఎప్పుడూ ఎక్కడలేని బరువునూ ఎక్కించి మోయిస్తుండేవాడు. ఇట్లా చాలా కాలం పాటు అతనికి ఊడిగం చేశాను గానీ, ఆ బాధను ఇక భరించలేకపోయాను. ఒక రోజున అతన్ని ఏమార్చి, ఇదిగో– ఇట్లా ఈ అడవిలోకి వచ్చి, దాక్కున్నాను. ఈ పులి రాజును చూస్తే లోక భీకరుడిగా కనబడుతున్నాడు. ఇక మీరేమో, గొప్ప విజ్ఞానులుగా తోస్తున్నారు. ఎలాగో ఒకలాగ మీ అనుగ్రహం పొందానంటే, నా భయం పోగొట్టుకొని బ్రతుక్కుంటాను. మీరు తప్ప నాకు వేరే గతి లేదు. 'శరణు జొచ్చినవాళ్ళను కాపాడటం అన్ని ధర్మాలలోకీ గొప్పది' అని ధర్మశాస్త్రం తెలిసినవాళ్ళు చెబుతుంటారు. నన్ను కాపాడండి" అన్నది అది. అప్పుడు ఆ నక్క దానితో "ఈ అరణ్యంలో ఒక గొప్ప మృగరాజు ఉన్నాడు. శత్రువుల శౌర్యం అనే దీపాన్ని తుపుక్కున ఆర్పే సుడిగాలి లాంటి మహాబలుడు, అయన. మేము ఆ సింహరాజు సేవకులం మాత్రమే. నువ్వు ఆయన్ని తప్పక దర్శించాలి. నీకు మావల్ల అయ్యే మేలు మేము చేస్తాము. అంతా మేలే జరుగుతుందిలే; భయపడకు– మావెంట రా!" అని దాన్ని వెంటపెట్టుకొని సింహం దగ్గరికి తీసుకెళ్ళాయి. ఆ ఒంటెకు వాటి మాటలు విని ధైర్యం వచ్చింది. మనస్సులో పొంగిపోతూ వాటి వెంట నడిచి పోయింది.

అప్పుడా కాకి, నక్క, పులి సింహరాజు దగ్గరికి వెళ్ళి, దాని ముందు నిలబడి, ఒంటె కథను తాము విన్నది విన్నట్లుగా చెప్పాయి. అటుపైన ఒంటెను ముందుకు నెట్టి సింహరాజుకు మ్రొక్కమన్నాయి. ఆ ఒంటె

# నీతి చంద్రిక కథలు



వినయంగా సింహ రాజుకు నమస్కరించి ఒక ప్రక్కగా నిలబడింది. సింహం దాన్ని దయతో చూసి, దానికి అభయం ఇచ్చి, కొంచెంసేపు ఆ సంగతీ ఈ సంగతీ మాట్లాడి– "నీకు మంత్రి పదవిని ఇస్తున్నాం. మా పాత మంత్రులతో కలిసి నువ్వు కూడా రాచ–కార్యాలను నెరపుతూ సుఖంగా ఉండు" అన్నది. "మహా ప్రసాదం" అని ఊపిరి పీల్చుకున్న ఒంటె ఆనాటినుండీ అణకువతో సింహరాజు చెప్పిన పనులన్నీ చేస్తూ ఉన్నది.

ఇట్లా చాలాకాలం గడిచింది. ఒకరోజున సింహం తన మంత్రులను పిలిచి "మంత్రులారా! నా శరీరం ఇప్పుడు వ్యాధి పీడితమైంది. నా ఒంట్లో ఇదివరకటంత సత్తువ ఉండటం లేదు– ఇప్పుడు అడవిలో తిరగలేను. నా ఆరోగ్యం బాగై, శరీరంలోకి కొంత శక్తి వచ్చి చేరేంతవరకూ నాకు మీరే ఆహారం సంపాదించి తెచ్చి ఇవ్వాలి" అన్నది. అది విని మంత్రులన్నీ "ప్రభూ! మేం చిన్నవాళ్ళం. బలహీనులం. మీకు ఒక్క పూటకు సరిపోయేంత ఆహారాన్ని కూడా తెచ్చి ఇచ్చేంత సమర్థత లేదు, మాకు! ఏదో, మీ పాదాల చెంతన పడి ఉండి, మీరు తినగా మిగిలిన దాన్ని తింటూ బ్రతుకుతున్నవాళ్ళం. మా శక్తి ఎంత పరిమితమైనదో దేవరవారికి తెలీనిది కాదు" అన్నాయి.

అప్పుడా సింహం వాటిని చూసి "దొరికినంతనే కానివ్వండి– కొంచెంతోటే సర్దుకుంటాను! అదికాక ఇప్పుడు నేనేం చేసేది? గతంలో చేసిన పనుల వల్ల నాకు ఇప్పుడు ఈ వ్యాధి ఒకటి, దాపురించింది. నడిచేందుకు ఏ కొంచెం శక్తి ఉన్నా మిమ్మల్ని కష్టపెట్టేవాడిని కాదు. అందువల్ల, భయపడకండి– అడవిలోకి వెళ్ళి, ఏలాంటి మాంసం అయినా పరవాలేదు– ఎంత దొరికితే అంత– తీసుకొని రండి. పోండి!" అని ఆజ్ఞాపించింది.

ఆ నాలుగు జంతువులూ సింహానికి ఎదురు చెప్పేంత ధైర్యం లేక, అడవిలోకి పోయి, అన్ని వైపులా వెతకటం మొదలు– పెట్టాయి. అయినా వాటికి సరైన ఆహారం ఏదీ దొరకనే లేదు. మధ్యాహ్నం అవుతుండే సరికి వాటి బాధ మరింత ఎక్కువైంది. నాలుగూ వేటికవి, వేరు వేరు దిక్కుల్లో పోయి, మాంసం కోసం వెతికాయి. అట్లా వెతుకుతూ వెతుకుతూ చివరికి కాకి, పులి, నక్క మాత్రం ఒక చోట కలుసు–కున్నాయి. చూడగా ఆ మూడింటిలో దేని దగ్గరా ఒక్క మాంసపు ముక్క కూడా లేదు!

అప్పుడు కాకి మిగిలిన రెండింటితో అన్నది– "మీరు ఏ కొంచెం మాంసాన్ని కూడా సేకరించినట్లు అనిపించటం లేదు. మీ అంతటి వాళ్ల చేత కాని పని, అల్పజీవిని– పక్షిని– నాకు ఎట్లా సాధ్యం? మధ్యాహ్నం అయ్యింది– ఇంకా తిరిగితే దానివల్ల పనికిమాలిన ఆయాసమే తప్ప, ప్రయోజనం ఏమాత్రం ఉండేటట్లు లేదు. మృగరాజు మన రాక కోసం ఎదురు చూస్తూ ఉంటాడు. ఆయన దగ్గరికి ఉత్త చేతులతో వెళ్ళటం కుదరదు–

ఇంతకాలమూ మనం ఆయన తెచ్చి ఇచ్చిన మాంసాన్ని పొట్టనిండా తిని, కాలు బయట పెట్టకుండా నిశ్చింతగా బ్రతికాం. ఆయనకు ఇప్పుడొక కష్టం వస్తే, ఒక్క పూటకు సరిపడేంత భోజనం అయినా తెచ్చి ఇవ్వలేని మనలాంటి సేవకులు ఎందుకు?" ఇప్పుడు నా మనస్సుకు ఒకే మార్గం కనబడుతున్నది– దాన్ని విని, మీకు తోచిన విధంగా చేయండి–" అన్నది వాటితో.

ఆపైన అది నలువైపులా కలయజూసి, మిగిలిన వాటికి దగ్గరగా జరిగి, గొంతు తగ్గించి, మెల్లగా "మనం ఈ ఒంటెను సరిపెట్టి– ఇవాల్టికి ఎలాగో ఒకలాగ రాజుగారి పనిని నెరవేర్చామంటే, రేపటి సంగతి రేపు చూసుకోవచ్చు. రాజుగారు తిని వదిలిపెట్టిన మాంసాన్ని మనం మరికొన్ని రోజులపాటు కడుపారా తినచ్చు కూడాను– ఆలోచించండి" అన్నది.

"మన రాజుగారు ఆ ఒంటెకు మంత్రి పదవిని ఇచ్చి చాలా గౌరవిస్తూ వస్తున్నాడు. అందువల్ల అంత త్వరగా దాన్ని చంపి తినడు. మనకై మనం అట్లాంటి పని ఏమైనా చేశామంటే ఆయన మనసుకు నొప్పి కలుగుతుంది– మనమే ఆయనకు దూరం అయిపోతాం. అందువల్ల నువ్వు చెప్పిన మార్గం మనకు సరిపోదు" అన్నది నక్క.

"ఆకలిగొన్నవాడికి తను చేసే పనుల్లో మంచి–చెడులేవీ పట్టవు. సొంతవాళ్లని చంపేందుకైనా పాల్పడతాడు గానీ, 'ఇది తప్పు పని కదా' అనుకోడు. ఆకలి బాధ వల్ల కాకపోతే– పాము తన గ్రుడ్లను, ఆడపులి తన పిల్లలను– ఎందుకు తింటాయి?" అన్నది కాకి మళ్ళీ అందుకొని.

అది విని పులి ఇట్లా అన్నది– "మన రాజుగారు ఆకలికి

# బాల గేయం

తట్టుకోలేక ఒంటెను చంపితే చంపనివ్వండి – దాంతో మనకు సంబంధం లేదు. మనం ఆయన దగ్గరికి వెళ్ళి, భయపడకుండా, మనం పడిన కష్టాలన్నీ వివరిద్దాం. 'అటుపైన ఏం చేయాలి' అనేది మనమూ, ఆయనా – కలిసి ఆలోచిద్దాం" అన్నది.

"సరే" అన్నాయి మిగిలిన రెండూ. అప్పుడు, ఒంటె ఇంకా తిరిగి రాకనే ఈ మూడూ వెళ్ళి, సింహం ముందు నిలబడ్డాయి.

"ప్రభూ! ఏం చెయ్యాలి? తిరగరాని చోట్లన్నిటా తిరిగాం; పడరాని పాట్లన్నీ పడ్డాం. ఇంత శ్రమ పడీ ఏం ప్రయోజనం? ఎంతో కరుణతో – మా రక్షణను, పోషణను సొంత పనుల మాదిరి బాధ్యతతో నిర్వర్తించే మా ప్రభువులవారికి – మా వల్ల ఆవగింజంత ఉపయోగమూ కలగలేదు! అయినా మా విన్నపం ఒకటి – కాదనకుండా వినండి. ప్రభువులవారు ఆకలి బాధ వల్ల చాలా డస్సిపోయి ఉన్నారు. మాలో ఒకడిని తిని, మీ ఆకలిని తీర్చుకోండి! మా యీ ప్రార్థనను మన్నించండి!" అన్నాయి.

**.-ఆచార్య ఇరపని మాధవి**

## బాల గేయం

**బొమ్మలమ్మా బొమ్మలు**
**రంగురంగుల బొమ్మలు**

**రకరకాల బొమ్మలు**

**సింగారాల బొమ్మలు**

**బంగారు బొమ్మలు**

**ఆడేపాడే బొమ్మలు**

**అందమైన బొమ్మలు**

**నీతిని నేర్పే బొమ్మలు**

**ఖ్యాతిని కూర్చే బొమ్మలు**



# రాము - రోబో







ఒక రోజు రాము పుస్తకాలు కొనటానికి రోబోతో కలసి బజారుకు వెళ్ళాడు

# రోబో కథలు




అక్కడ ఓ ఇద్దరు వ్యక్తులు మోటార్ బైకు మీద వచ్చి ఒక మహిళను అడ్డగించటం చూసారు




చూస్తూ ఉండగానే , వాళ్ళు ఆహిల మేడలో గొలుసును లాక్కొని పారిపోవాలని చూసారు





వెంటనే రాము , రోబో ఇద్దరు స్పందించి వాళ్ళను అడ్డగించారు




ఆ దెబ్బకు భైఅపడి వాళ్ళు పారిపోయారు .అక్కడున్న వాళ్ళందరూ రాము సమయస్ఫూర్తిని అభినందించారు

# విక్రమార్క భేతాళ కథలు






## ధ్రువుడు

పట్టువదలని విక్రమార్కుడు మరలా స్మశానం చేరుకుని చెట్టుపైన ఉన్న బేతాళుని బంధించి తనభుజంపైన చేర్చుకుని మౌనంగా నడవసాగాడు.

శవాన్ని ఆవహించిఉన్నబేతాళుడు “భళా విక్రమార్క నీపట్టుదల మెచ్చదగినది. నాకు ధృవుని సంతతి గురించి తెలుసుకోవాలనిఉన్నది సకలకళావల్లభుడవైన నీవు నాకు తెలియజేయి తెలిసిచెప్పకపోయావో మరణిస్తావు “అన్నాడు.

“ బేతాళా ఋగ్వేదం ప్రకారము ధ్రువ స్వాయంభువ మనువుకి ప్రియవతుడు, ఉత్తానపాదుడు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో ఉత్తానపాదుడు ప్రముఖుడు. ఉత్తానపాదుడికి సునీతి, సురుచి అనే ఇద్దరు భార్యల వలన ధ్రువుడు (సునీతి) ఉత్తముడు (సురుచి) అనే ఇద్దరు కుమారులు కలిగారు. ఉత్తానపాదుడికి సునీతి కంటే సురుచి అంటే ప్రేమ, అనురాగం ఎక్కువగా ఉండేవి. ఒకరోజు సురుచి కుమారుడైన ఉత్తముడు తండ్రి తొడపై కూర్చొని ఉండగా దానిని ధ్రువుడు చూసి తాను తండ్రి తొడ ఎక్కబోతుండగా సురుచి చూసి ‘ నీకు తండ్రి తొడ పై ఎక్కే అధృష్టం లేదు, అదే కనుక ఉన్నట్లయితే నువ్వు నా సవతి కుమారుడిగా పుట్టి ఉండేవాడివి కాదు ‘ అని అవహేళన చేస్తుంది. ఆ పరుష భాషణానికి చింతాక్రాంతుడై ధ్రువుడు తన తల్లి సునీతి వద్దకు వెళ్ళి జరిగిన విషయం చెబుతాడు. అప్పుడు సునీతి ధ్రువుడితో నాయనా కాలప్రభావం వలన నీ తండ్రి తనను దాసీ కంటే తక్కువగా చూస్తున్నాడని, కష్టం



# భేతాళ కథలు

కలిగించే పలుకులైన సవతి సరైన విషయం చెప్పిందని, శ్రీహరి పాదధ్యానము వలన జరగనివి ఉండవని స్వాయంభువ మనువు శ్రీహరిని ధ్యానించి ఉత్తమ గతి పొందాడని చెబుతుంది. అప్పుడు ధ్రువుడు శ్రీహరిని ప్రసన్నం చేసుకోవడానికి రాజధాని నుండి అడవికి బయలుదేరాడు.

అప్పుడు మార్గమధ్యములో నారదుడు కనిపించి ఎక్కడికి

వెళ్ళుతున్నావు అని అడుగగా ధ్రువుడు అప్పటి వరకు జరిగిన వృత్తాంతం తన సవతి తల్లి చేత పొందిన అవమానం చెబుతాడు. నారదుడు ధ్రువుడిని ఓదార్చి రాజధాని నగరం పంపడానికి ప్రయత్నిస్తాడు. కాని ధ్రువుడి పట్టుదలకు మెచ్చి యమునా నది తీరములో ఉన్న మధువనంలో ధర్భాసీనుడవై ప్రాణాయామ నిష్ఠతో శ్రీ మహావిష్ణువును ఆరాధించమని ఓం నమో భగవతే వాసుదేవాయ అనే నారాయణ మంత్రము ఉపదేశిస్తాడు. ధ్రువుడు యమునానదిలో త్రికరణ శుద్ధిగా స్నానము చేసి దర్భాసీనుడై నారాయణు గురించి తపస్సు చేస్తాడు. ముందు మూడు రోజులకు ఒకమారు వెలగ పండు లేదా రేగి పండు తినేవాడు తరువాత ఆరు రోజులకు ఒకమారు పండి రాలిన ఆకులు తింటు తపస్సు చేశాడు. ఆ తరువాత మూడు నెలలకు తొమ్మిది రోజులకు ఒకమారు మంచి నీరు త్రాగి తపస్సు చేశాడు. ఆ తరువాత 12 రోజులకు ఒకమారు గాలి పీల్చి తపస్సు చేశాడు. మరికొన్ని రోజులకు గాలి కూడా పీల్చకుండా తపస్సు చేస్తూండగా సమస్త బ్రహ్మాండంలో అల్లకల్లోలం సృష్టించబడి దేవతలు నారాయణుడి వద్దకు వెళ్ళి విషయం విన్నవిస్తారు. అప్పుడు నారాయణుడు ధ్రువుడు తన గురించి తపస్సు చేస్తున్నాడని, వాని వలన ఈ ఉపద్రవం వస్తున్నదని చెప్పి వానికి ప్రత్యక్షం అయ్యి దీక్ష విరమింప జేస్తానని చెబుతాడు.

నారాయణుడు ధ్రువుడికి శంఖ చక్రాలతో ప్రత్యక్షమై ధ్రువుడి శిరస్సు

నిమిరగా ధ్రువుడు 12 శ్లోకాలతో నారాయణుడిని స్తుతిస్తాడు. దానికి నారాయణుడు ప్రీతి చెంది అంతరిక్షంలో సప్తఋషులు, నిఖిల తారాగణాలు, సూర్యచంద్రులు నిరంతరం ప్రదక్షిణం చేసే ధ్రువక్షితి అనే స్థానం కలిపిస్తున్నానని చెప్పి, ఆ ధ్రువక్షితికి చేరే ముందు కొన్ని రోజులు రాజ్యపరిపాలన చేయమంటాడు. ఆ విధంగా నారాయణుడిని ప్రసన్నం చేసుకొని ఆశీర్వాదం పొందిన ధ్రువుడి తిరిగి రాజధాని చేరుకొంటాడు. రాజధాని చేరుకొనిన ధ్రువుడిని చూసి తండ్రి ఉత్తానపాదుడు సంతోషం పొంది, రాజ్యానికి పట్టాభిషేకం చేసి వానప్రస్థాశ్రమమునకు వెళ్తాడు. శింశుమాన ప్రజాపతి కుమార్తె అయిన భ్రమిరిని వివాహం చేసుకొని కల్పుండు,వత్సరుడు,అనేకుమారులను సంతానంగా పొందుతాడు . అనంతరం ధన్య అనే భార్యకు శిష్టుడు, శంభువు అనే భార్యకు భవ్యుడు, గర్భుడు,వృషభుడు,వృకుడు,వృకలుడు,ధ్రతిమంతుడు అనే కుమారులు కలిగారు. అనంతరం వాయివు కుమార్తె అయిన ఇలా అనే

కన్యకని వివాహం చేసుకొని ఆమె వలన ఉత్కలుడు అనే కుమారుడిని, కుమార్తెని పొందుతాడు.

ఒకరోజు తన సోదరుడైన ఉత్తముడు అరణ్యానికి వేటకు వెళ్ళి ఒక యక్షుని చేతిలో మరణించాడు. ఆ వార్త విన్న సురుచి అగ్నిలో ప్రవేశించి ప్రాణ త్యాగం చేసింది. ఈ రెండు విషయాలు మనస్థాపం కలిగించి ధ్రువుడు హిమయత్పర్వతం లోయలో ఉన్న అలకపురిలో ఉన్న యక్షుల మీద యుద్ధం ప్రకటించాడు. కొద్ది సేపటి తరువాత యక్షులు మాయ యుద్ధం చేయట మొదలు పెట్టారు. వారితొ మాయాయుద్ధం చేసే దారి తోచక ఆలోచిస్తుంటే మునులు ప్రత్యక్షమై నిఖిపలోకాలకు మూల కారకుడైన నారాయణుడిని స్మరించమని చెబుతారు. నారాయణుడిని స్మరించి నారాయాణాస్త్రం సంధించగా యక్షుల శక్తి సన్న గిల్లి వారి కాళు చేతులు మొండలు విరిగి క్రింద పడి పోయాయి. అప్పుడు ధ్రువుడి తాత స్వాయంభువ మనువు ప్రత్యక్షం అయి దేహాభిమానం కలిగిన పశుపక్ష్యాదులు చేసే కిరాతక కృత్యాన్ని చేస్తున్నడని,నారాయణుడిని ప్రసన్నం చేసుకొనిన నీకు అద సరికాదని హితబోధ చేశాడు. అంతేకాక యక్షులతో యుద్ధం వల్ల శివుడినికి సన్నిహితుడైన కుబేరుడికి ఆగ్రహం వచ్చిందని చెబుతాడు. ధ్రువుడు తన తాత మాటలు విని విరమించాడని తెలుసుకొని కుబేరుడు సంతోషించి, ధ్రువుడు ఉన్న ప్రదేశానికి వచ్చాడు. అప్పుడు ధ్రువుడు కుబేరుడికి నమస్కరించగా కుబేరుడు ధ్రువునితో మీతతా మాటలు విని యుద్ధం ఆపినందుకు సంతోషంగా ఉన్నది. నిర్మలమైన శ్రీమహావిష్ణువును సదా స్మరిస్తూ జీవననం

# భేతాళ కథలు



జరపమని సెలవిచ్చి వెళ్ళిపోతాడు.

ధ్రువుడు రాజధాని చేరి భూరి దానాలతో యజ్ఞాలు సాగించి కొంత కాలం పరిపాలన చేశాడు. తరువాత రాజ్యాన్ని తన కూమారుడికి అప్పగించి, తపస్సు చేసుకోవడానికి బదరికావనములో పద్మాసీనుడై శ్రీ మహా విష్ణువు స్మరిస్తూ కాలం వెల్లబుచ్చుతుండగా , ఒకరోజు నంద సునంద అనే ఇద్దరు నారాయణ సేవకులు దివ్యవిమానం మీద ధ్రువుడిని తీసుకొని వెళ్ళడానికి వస్తారు. ధ్రువుడా దివ్యవిమానం ఎక్క లేకపోతుండగా యముడు వచ్చి తన వీపు మీద నుండి ఆ విమానం ఎక్కమనై చెబుఇతాడు. అలా వెళ్ళుతుండగా ధ్రువుడు నారాయణ

సేవకులతో తన తల్లి చూడవలెనని కోరిక ఉన్నదని తెలుపగా వారి ముందు ఉన్న విమానం పైనున్న సునీతిని చూపించగా ధ్రువుడు ఆనందిస్తాడు.నేటికి మనకు కనిపించే ధ్రువనక్షత్రము ధ్రువుడి నారాయణ భక్తి సామ్రాజ్యపాలన ఫలంగా లభించనదే అని చెబుతారు.

ధృవుని అనంతరం రాజ్యపాలన వత్సరుడు చేపట్టాడు. ఇతని భార్య సర్వర్ధి వీరికి పుష్పార్ణుడు,చంద్రకేతుడు,ఇష్టుడు, ఊర్జుడు,వసువు,  అనే వారు జన్మించారు.

వీరిలో పుష్పార్ణునికి ప్రభ, దోషా అనే ఇరువురిభార్యలు. ప్రభకు ప్రాతర్మ, ధంధన,సాయిలు అనే ముగ్గురు పుత్రులు,ధోషకు ప్రదోషుడు,నిశీధుడు, వ్యష్టుడు అనే వారు కలిగారు.వీరిలో వ్యాష్టిడి భార్య పుష్కరిణి వీరికి సర్వతేజుడు జన్మించాడు.అతని భార్య ఆకూతి వీరికి చక్షస్సు అనే మనువు జన్మించాడు.అతని భార్య నడ్వల వీరికి పురువు,కుత్సుడు, ద్యుమ్నుడు, సత్యవంతుడు,బతుడు,వ్రతుడు, అగ్నిష్టోముడు, అతి రాత్రుడు,సుద్యముడు,శిబి,ఉల్మకుడు అనేవారు జన్మించారు.వీరిలో ఉల్మకునకు అంగుడు, సుమనుడు, ఖ్యాతి,క్రతువు,అంగీరసుడు, గయుడు జన్మించారు. అంగుడు సునీతి దంపతులకు వేనుడు జన్మించాడు. అతని ప్రవర్తన నచ్చని అంగుడు సతీ సమేతంగా వనలకు వెళ్ళిపోయాడు.మునుల శాపంతో వేనుడు మరణించగా,మునులు వేనుడి శరీరంనుండి నారాయణుడి అంశంతో ఒక బాలుని సృంటించారు. అతని పేరు పృథుడు. ఇతను తొలి చక్రవర్తిగా గుర్తింపు పొందాడు.

ఇతని భార్య అర్చి వీరికి విజాతశ్వుడు,ధూమ్రాశ్వుడు, హోర్యాశ్వుడు, ద్రవిణుడు,వృకుడు,అంతర్ధానుడు ,హవిర్ధానుడు అనేకు మారులు కలిగారు.పృథువు పట్టాభిషేకానికి కుబేరుడు నవరత్నఖచిత బంగారు సింహాసనం,వరుణ దేవుడు చంద్రకాంతులు వెదజల్లే ఛత్రం,వాయు దేముడు వింజామరం,యముడు రాజదండము,బ్రహ్మదేవుడు వేద కవచాలు,సరస్వతి దేవి ముత్యాల దండ,ఇంద్రుడు కిరీటం,లక్ష్మీదేవి తరగని సంపద,శివుడు ఖడ్గాన్ని,పార్వతి దేవి శత చంద్రా అనే డాలుని,చంద్రుడు తెల్లని గుర్రాలను,సూర్యుడు శరాలు,అజగవం అనే ధనస్సును,భూదేవి యోగమాయలైన పాదుకలు బహుకరించారు. పృథు దంపతులు నిరంతర హరినామ స్మరణతో వంద అశ్వమేధ యాగాలు చేసి,సనత్కుమారుని ద్వారా జ్ఞాన భోధన పొంది స్వర్గం చేరారు “అన్నాడు విక్రమార్కుడు.

అతనికి మౌనభగంకావడంతో శవంతోససహ మాయమైన బేతాళుడు మరలా చెట్టుపైకిచేరాడు.

పట్టువదలని విక్రమార్కుడు బేతాళునికై మరలా వెనుతిరిగాడు.

## చూపించాల్సిన సినిమా

ఇవాల్టి రోజున ఎటువంటి సినిమాలు వస్తున్నాయో అందరికి తెలిసిందే , వాటి వాటిని చూసి పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారో కూడా అందరికి తెలుసు . సినిమా చెడ్డది కాదు .మంచి సినిమా పిల్లలకు చూపిస్తే దానివల్ల ఎంతో ప్రయోజనం కుడా ఉంటుంది . అందుకే ఇక్కడ మంచి సినిమాలను పరిచయం చేస్తున్నాము .




. భక్త ప్రహ్లాద 1967 లో చిత్రపు నారాయణ మూర్తి దర్శకత్వంలో విష్ణు భక్తుడైన ప్రహ్లాదునిని కథ ఆధారంగా వచ్చిన సినిమా. ఈ చిత్రాన్ని ఎవిఎం ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.వి. మెయ్యప్పన్ నిర్మించాడు. ఈ చిత్రానికి రచన డి. వి. నరసరాజు. సంగీతం సాలూరి రాజేశ్వరరావు. దీనికి మునుపు 1931, 1942 లో కూడా ఇదే పేరుతో తెలుగులో సినిమాలు వచ్చాయి. ఈ సినిమాలో హిరణ్యకశిపుడిగా ఎస్.వి. రంగారావు, ప్రహ్లాదుడిగా రోజారమణి, ప్రహ్లాదుడి తల్లిగా అంజలీ దేవి నటించారు.

ఈ సినిమాను తమిళ, హిందీ భాషల్లో కూడా అనువాదం చేశారు. ఈ చిత్రంతోనే రోజారమణి వెండితెరకు పరిచయం అయ్యింది. అంతకు ముందు దాకా కేవలం సాంఘిక చిత్రాలకే పరిమితమైన డి. వి. నరసరాజు రచించిన తొలి పౌరాణిక చిత్రం ఇది. 1942 లో వచ్చిన



# చూపించాల్సిన సినిమా

భక్త ప్రహ్లాద చిత్రానికి కూడా చిత్రపు నారాయణ మూర్తి దర్శకత్వం వహించాడు.

వైకుంఠము వాకిలి వద్ద కావలి ఉండే జయ విజయులు తపోధనులైన సనకసనందులను లోనికి వెళ్ళనీయక అడ్డుకొని అపహాస్యం చేయడంతో వారు కోపించి రాక్షసులు కమ్మని శపిస్తారు. విష్ణువును శరణు వేడిన జయవిజయులకు శ్రీహరి రెండు ప్రత్యామ్నాయాలు చెబుతాడు. ఏడు జన్మలు ఆయన భక్తులుగా ఉంటారా లేక మూడు జన్మలు విరోధులుగా ఉంటారా అని అడుగుతాడు. వారు ఏడ జన్మలు విష్ణువు దూరంగా ఉండలేమని మూడు జన్మలు ఆయన విరోధులుగా పుట్టి ఆయన చేతిలో మరణించి తిరిగి వైకుంఠం చేరేలా శాప విమోచనం పొందుతారు.

వారి మొదటి జన్మలో హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగా దితి గర్భాన జన్మిస్తారు. హిరణ్యాక్షుడు శ్రీహరి చేతిలో వరాహరూపం ద్వారా మరణించినట్లు తెలుసుకొన్న హిరణ్యకశిపుడు శ్రీహరిని మట్టుపెట్టాలంటే కొన్ని శక్తులు కావాలని బ్రహ్మ కోసమై ఘోర తపస్సు చేసి తనకు పగలు కాని, రాత్రి కాని – బయటా, లోపలా కాని – మనిషి వలన కాని, జంతువువలన కాని, ఏ ఆయుధముల వలన కాని మరణం లేకుండా వరం పొందుతాడు.

హిరణ్యకశిపుడు తపస్సు చేయుచున్నపుడు ఇంద్రుడు ఆమె భార్యను అపహరించి తీసుకొని పోతున్నపుడు నారదుడు అడ్డుకొని ఆమెను తన ఆశ్రమమునకు తీసుకొని వెళతాడు. అక్కడ ఆమెకు శ్రీహరి గురించి జ్ఞానభోద చేయుచున్నపుడు ఆమె కడుపులో ఉన్న ప్రహ్లాదుడు వింటుంటాడు. తపస్సు ముగించి వచ్చిన హిరణ్యకశిపుడు తన భార్యను నారద ముని ఆశ్రమమునుండి తీసుకెళ్ళి, సమస్త లోకాలనూ జయించి దేవతలను బానిసలుగా చేసుకొంటాడు.

ప్రహ్లాదుడు పెరుగుతూ హరిభక్తిని కూడా పెంచుకొంటుంటాడు. తండ్రికి అది ఇష్టముండదు. హరి మనకు శత్రువు అతడిని ద్వేషించమని చెప్తాడు. అయినా హరినామ స్మరణ చేస్తూ తన తోటి వారిని కూడ హరి భక్తులుగా మార్చుతుంటాడు. అనేక విధాలుగా చెప్పి చెప్పి విసిగిన హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని చంపివేయమని ఆదేశిస్తాడు. ప్రహ్లాదుని చంపుటకు తీసుకొని పోయిన వారు అతడిని అనేక విధాలుగా చంపుటకు ప్రయత్నించిననూ ప్రహ్లాదుడు హరి ప్రభావము వలన చనిపోడు. హిరణ్య కశిపుని వద్దకు వచ్చి వారు మహారాజా! పాములతో కరిపించితిమి, కొండలపై నుండి తోయించితిమి, ఏనుగులతో తొక్కించితిమి, మంటలలో వేయించితిమి, సముద్రములో పడవేసితిమి అయిననూ ప్రహ్లాదునికేయు అవ్వలేదని చెపుతారు. హిరణ్య కశిపుడు తన చేతులతో విషము తాగించినా ప్రహ్లాదుడు చనిపోక తనను అనుక్షణం ఆ శ్రీహరి రక్షిస్తూ ఉంటాడని చెపుతాడు. నిన్ను రక్షించిన శ్రీహరి ఎక్కడున్నడని అడిగిన తండ్రితో సర్వాంతర్యామి అయిన శ్రీహరి ఎక్కడైనా, అంతటా తానై ఉంటాడని అంటాడు ప్రహ్లాదుడు. అయితే ఈ స్థంభములో ఉంటాడా నీ శ్రీహరి చూపించు అని, స్థంభమును బ్రద్దలు కొడతాడు హిరణ్యకశిపుడు. స్థంభమునుండి నృసింహావతారమున వెలువడిన శ్రీ మహావిష్ణువు సంధ్యా సమయమున, ఇంటి బయటాలోనా కాని గడపపై, మానవ శరీరము, జంతువు కాని రూపములో ఆయుధము లేకుండా తన వాడి గోళ్ళతో హిరణ్యకశిపుని సంహరిస్తాడు.

★★★



# వండర్ కిడ్స్




రాజ్‌కోట్‌లో, వయస్సు మరియు శారీరక సవాళ్లు పరిమితులు కావని పార్శ్వ షా నిరూపించాడు. కేవలం రెండు సంవత్సరాల 304 రోజుల వయస్సులోనే, ఆల్బమ్ విడుదల చేసిన అతి పిన్న వయస్కుడిగా (పురుషుడు) పార్శ్వ నిలిచి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఏప్రిల్ 14, 2019న విడుదలైన అతని ఆల్బమ్, “పార్శ్వ”, భక్తి పాటలు మరియు శ్లోకాలను కలిగి ఉంది. ఇది పెద్ద పిల్లలలో కూడా అరుదుగా కనిపించే జ్ఞాపకశక్తి, లయ మరియు స్పష్టతను ప్రదర్శిస్తుంది.

పార్శ్వ సాధించిన ఈ ఘనతను మరింత స్ఫూర్తిదాయకంగా మార్చేది అతని వైద్య ప్రయాణం. రెండు పాదాలు లోపలికి వంగి ఉండే ‘బైలాటరల్ క్లబ్‌ఫుట్’ అనే పరిస్థితితో జన్మించిన పార్శ్వ, జీవిత ప్రారంభాన్ని చాలా కష్టంగా ఎదుర్కొన్నాడు. సున్నితమైన ప్లాస్టర్ కట్టులు మరియు చిన్న శస్త్రచికిత్సలతో కూడిన పొన్సెటి పద్ధతిని ఉపయోగించి ముందస్తుగా చికిత్స అందించడం వల్ల, అతను రెండు సంవత్సరాల వయస్సుకే ఆత్మవిశ్వాసంతో నడవగలిగాడు. కానీ పార్శ్వ కేవలం నడకతో ఆగలేదు——అతను అప్పటికే ప్రదర్శనలు ఇస్తూ, రికార్డింగ్ చేస్తూ, ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే సంగీతాన్ని సృష్టిస్తున్నాడు.

ఈ కథ దృఢ సంకల్పం, ప్రతిభ మరియు ముందుచూపుతో కూడిన తల్లిదండ్రుల పెంపకానికి ఒక వేడుక. అతని తల్లిదండ్రులు, జిగర్ మరియు అమీ షా, అతని వైద్య చికిత్సకు మద్దతు ఇస్తూనే అతని సామర్థ్యాలను ప్రోత్సహించారు. ప్రోత్సాహం మరియు శ్రద్ధ అసాధారణమైన సామర్థ్యాన్ని ఎలా వెలికితీయగలవో వారు నిరూపించారు. ఈ రోజు, పార్శ్వ ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా, చిన్న పిల్లలు కూడా అద్భుతమైన విజయాలు సాధించగలరని నమ్మడానికి లెక్కలేనన్ని కుటుంబాలకు స్ఫూర్తినిస్తున్నాడు.★★★

# ధారావాహిక




# దుస్సల

దుస్సల మహాభారత ఇతిహాసములో హస్తినాపుర అంధరాజు ధృతరాష్ట్రుడు, గాంధారిల కుమార్తె, కౌరవుల సోదరి. సింధు దేశ రాజు సైంధవుడిని వివాహం చేసుకుంది. కురుక్షేత్ర సంగ్రామంలో జయద్రదుడిని అర్జునుడు సంహరించాడు. ఈమెకు సురధుడు అను కుమారుడు ఉన్నాడు.

గాంధారి భక్తిని చూసిన వేద వ్యాసుడు 100మంది కుమారులు పుట్టడానికి వరం ఇచ్చాడు. గాంధారి గర్భవతి అవుతుంది, కాని 2 సంవత్సరాలు అయినా కాని ప్రసవం కాదు. ధృతరాష్ట్రుడి తమ్ముడు పాండురాజు భార్య కుంతి పాండవులలో పెద్దవాడికి జన్మనిచ్చిందని విన్న గాంధారి, నిరాశ నిస్సహాయతతో కడుపుపై కొట్టుకుంటుంది. ఫలితంగా గర్భస్థ శిశువు బూడిదరంగులో ఉన్న ముద్దలాగా పుడుతుంది. తనకి అందరూ మగపిల్లలే కాకుండా ఒక్క ఆడపిల్ల కూడా ఉంటే బాగుంటుందని గాంధారి కోరగా, ఆ కోరికను మన్నించి వ్యాసుడు గాంధారి గర్భస్థ శిశువుని 101 భాగాలుగా విభజించి, మట్టికుండలలో నిల్వచేసి మరో 2 సంవత్సరాలు దాచిపెడతాడు. అలా 100మంది సోదరులు, ఒక సోదరి దుస్సల జన్మించారు.

కురుక్షేత్ర యుద్ధంలో దుర్యోధనుడి సోదరి దుశాల విధవరాలైంది. ఆమె భర్త, సింధు రాజు అయిన జయద్రథుడు, యుద్ధభూమిలో అర్జునుడి చేతిలో హతమయ్యాడు. తన కుమారుడైన అభిమన్యుడి మరణానికి అతనే కారణం.

యుద్ధం తరువాత, పాండవులు మళ్ళీ అశ్వమేధ యజ్ఞం చేశారు. యజ్ఞానికి ఉపయోగించే అశ్వాన్ని అనుసరించే పని అర్జునుడికి అప్పగించబడింది. ప్రతిఘటించిన రాజు ఓడిపోయాడు, బహుశా యుధిష్ఠిరుడి పట్టుదల వల్లే అతన్ని చంపలేదు.

సైంధవులతో భీకర యుద్ధం జరుగుతోంది. వారు తమ రాజు జయద్రథుడి మరణాన్ని మర్చిపోలేదు.

సైంధవ సైనికులు పారిపోవడం ప్రారంభించారు, మిగిలిన వారు చంపబడుతున్నారు. దుశల అర్జునిడి వద్దకు వెళ్లి దయ చూపమని వేడుకుంది. ఆమె కుమారుడు తండ్రి మరణంతో దుఃఖించి, అర్జునుడి రాకకు భయపడి మరణించాడు. ఆమె తన మనవడితో కలిసి వచ్చింది.



అర్జునుడు ఆమెను ఓదార్చాడు. దుశాల సైనికులను నిగ్రహించి, లొంగిపోవడాన్ని అంగీకరించాడు.

దుస్సల పాండవులకు కూడా సోదరి అవుతుంది. కురుక్షేత్ర సంగ్రామం తరువాత యధిష్ఠురుని అశ్వమేధ యాగంలో భాగంగా అర్జునుడు సింధు దేశానికి వచ్చినప్పుడు దుస్సల మనుమడు అతనితో యుద్ధం చేయగా, దుస్సల కోరిక మేరకు అర్జునుడు ఆమె మనుమనిని ప్రాణాలతో విడిచిపెడతాడు. దుస్సల మనవడిని సింధు రాజ్యానికి రాజుగా చేసి అక్కడినుండి తిరిగి వచ్చేశాడు. సోదరి దుస్సల కారణంగా పాండవ, కౌరవుల మధ్య ఉన్న వైరం నిలిచిపోతుంది

★★★

**బాల గేయం**

చెడుకు చెడుగుడు

మంచికై నిలబడు

క్రమశిక్షణకు కలబడు

విద్యార్థి ఓ విద్యార్థి

క్రమశిక్షణ ఉక్కుతో

చేసిన కోటు

క్రమశిక్షణకు

సూర్యుడుతో పోటీపడు

నవగ్రహాలతో నడు

చేతి గోళ్లు కత్తిరించు

జుత్తు సరిగా కత్తిరించు

జుత్తు సరిగా దువ్వుకో

మంచి దుస్తులు ధరించు

మంచి భాష మాట్లాడు

మంచి పలుకులు పలుకు

అశ్లీలపు పలుకులు పలకకు

ఆడవాళ్ళను గౌరవించు

సమాజ కట్టుబాట్లు కాపాడు

పెద్దలను, ముందు తరాలను

అనుసరించు

చట్టాలు తెలుసుకో

చట్టాలు ఆచరించు

తల్లి తండ్రులను

తోడబుట్టిన వారిని ప్రేమించు

విద్యార్థి దశలో చదువుపై

దృష్టి పెట్టు

అనవసర ప్రేమల జోలికి పోకు

ఆటోలు, బైక్ ల జోలికి పోకు

మత్తు పదార్థాలకు

డ్రగ్స్, గంజాయి కి

నీలి చిత్రాలకి

చెత్త సినిమాలకు

ఆల్కహాల్ కు

దూరంగా వుండు

ఇంటర్నెట్ కు

డబ్బుకు

ప్రపంచంలో మంచికి

నువ్వు యజమానివి

తప్పు చెడుకు

బానిసవు కాదని తెలుసుకో

ఆత్మహత్యలు నివారించు

ప్రపంచం నీ గుప్పిట్లో

ఉందని గమనించు

నీ సుమనసు తలుపులు తెరువు

నీ ఊపిరి పై

నీ ఆలోచనలపై హక్కు

కేవలం నీదని తెలుసుకో

ప్రపంచంలోని మంచిని చూడు

**రాళ్లబండి సంగం నాయుడు**



# పృథ్వీరాజ్ చౌహాన్

పృథ్వీరాజు చౌహాను (1168–1192 సా.శ.) రాజపుత్ర వంశమైన చౌహాను (చౌహమాన) వంశానికి చెందిన ప్రముఖ చక్రవర్తి.

ఈయన 12వ శతాబ్దపు రెండవ అర్ధభాగంలో ఉత్తర భారతదేశాన్ని పాలించాడు. పృథ్వీరాజు ఢిల్లీని పాలించిన రెండవ చివరి హిందూ చక్రవర్తి. (చివరి హిందూ చక్రవర్తి హేమూ). 11 ఏళ్ల వయసులో 1179లో సింహాసనాన్ని అధిష్టించిన పృథ్వీరాజు అజ్మీరు, ఢిల్లీలు జంట రాజధానులుగా పరిపాలించాడు.

ప్రస్తుత రాజస్థాను, హర్యానా రాష్ట్రాలలోని చాలాభూభాగ ప్రాంతం పృథ్వీరాజు పాలనలో ఉండేది. ఈయన ముస్లిం దండయాత్రలకు వ్యతిరేకంగా రాజపుత్రులను సంఘటితం చేశాడు. అందుకు గాను రాజపుతు సామ్రాటు పృథ్వీరాజు చౌహాను అన్న బిరుదును పొందాడు. పృథ్వీరాజు కనౌజును పరిపాలించిన ఘద్వాల రాజు జయచంద్ర కూతురైన సంయుక్త (సంయోగిత) ను ఆమె తల్లితండ్రులకు వ్యతిరేకంగా తూసుకుని వెళ్ళి పెళ్ళి చేసుకోవటం భారతదేశపు జనసాహిత్యంలో చాలా ప్రసిద్ధమైన ప్రేమకథ. సమ్యుక్త ఆయనను వరించింది అనడం ఇందులో ప్రత్యేకం. పృథ్వీరాజు ఆస్థానకవి, స్నేహితుడైన చంద్ బర్దాయి వ్రాసిన " పృథ్వీరాజ్ రాసో " అనే కావ్యం ఈ కథ మీద ఆధారితమైనదే. పృథ్వీరాజు చౌహాను రాజపుత్ర సామ్రాట్ అగ్నికులక్షత్రియులు అని ఆయన మిత్రుడు మంత్రి అయిన

# అమరవీరులు

చాందు బర్దాయి తను వ్రాసి ప్రచురించిన " పృథ్వీరాజు రాసో " అనే పుస్తకంలో తెలియజేసాడు.

పృథ్వీరాజు 1191లో మొదటి తారాయిను యుద్ధంలో గెలిచాడు. పృథ్వీరాజు చౌహాను చేతిలో మమ్మదు గోరి మరణించాడు

పృథ్వీరాజు చహమాన రాజు సోమేశ్వరుడు. రాణి కర్పూరదేవి (ఒక కల్చూరి యువరాణి) దంపతులకు జన్మించాడు. పృథ్వీరాజు ఆయన తమ్ముడు హరిరాజ ఇద్దరూ గుజరాత్‌లో జన్మించారు. అక్కడ వారి తండ్రి సోమేశ్వరుడు తన మేనమామల సంరక్షణలో చాళుక్య ఆస్థానంలో పెరిగాడు. పృథ్వీరాజ విజయ ప్రకారం పృథ్వీరాజు జ్యేష్ఠ మాసం పన్నెండవ రోజున జన్మించాడు. ఆ గ్రంథం ఆయన పుట్టిన సంవత్సరాన్ని పేర్కొనలేదు. కానీ ఆయన జనన సమయానికి సంబంధించిన కొన్ని జ్యోతిష్య గ్రహ స్థానాలను అందించి వాటిని శుభప్రదమైనవిగా పేర్కొంది. ఈ స్థానాల ఆధారంగా కొన్ని ఇతర గ్రహ స్థానాలను ఊహించి దశరథ శర్మ పృథ్వీరాజు జనన సంవత్సరాన్ని క్రీ.శ. 1166 (1223 వి.సం.)గా లెక్కించాడు.

పృథ్వీరాజు మధ్యయుగ జీవిత చరిత్రలు ఆయన మంచి విద్యను అభ్యసించాడని సూచిస్తున్నాయి. పృథ్వీరాజ విజయ ఆయన 6 భాషలలో ప్రావీణ్యం సంపాదించాడని పేర్కొంది; పృథ్వీరాజు రాసో ఆయన 14 భాషలు నేర్చుకున్నాడని పేర్కొంది. ఇది అతిశయోక్తిగా కనిపిస్తుంది. చరిత్ర, గణితం, వైద్యం, సైనిక శాస్త్రం, చిత్రలేఖనం, తత్వశాస్త్రం (మీమాంస), వేదాంతశాస్త్రంతో సహా అనేక విషయాలలో ఆయన నిష్ణాతుడయ్యాడని రాసో పేర్కొంది. రెండు గ్రంథాలు కూడా ఆయన ముఖ్యంగా విలువిద్యలో ప్రావీణ్యం కలవాడని పేర్కొన్నాయి

2వ పృథ్వీరాజ మరణానంతరం పృథ్వీరాజు తండ్రి సోమేశ్వరుడు చహమాన రాజుగా పట్టాభిషిక్తుడైనప్పుడు పృథ్వీరాజు తండ్రితో గుజరాతు నుండి అజ్మీరుకు వెళ్ళాడు. సోమేశ్వరుడు క్రీ.శ. 1177లో (1234 విక్రమ సంవత్సరం) మరణించాడు. అప్పుడు పృథ్వీరాజుకు సుమారు 11 సంవత్సరాల వయస్సు. సోమేశ్వరుని పాలన నాటి చివరి శాసనం, పృథ్వీరాజు పాలన నాటి మొదటి శాసనం రెండూ ఇదే సంవత్సరానికి చెందినవి. ఆ సమయంలో మైనరు అయిన పృథ్వీరాజు, తన తల్లిని



సంరక్షకురాలిగా చేసుకుని సింహాసనాన్ని అధిష్టించాడు. హమ్మిర మహాకావ్యం ప్రకారం సోమేశ్వరుడే స్వయంగా పృథ్వీరాజును సింహాసనం మీద కూర్చోబెట్టి ఆ తర్వాత అడవులకు వెళ్ళిపోయాడని వివరిస్తుంది. అయితే ఇది సందేహాస్పదమైనది.

రాజుగా తన తొలి సంవత్సరాలలో పృథ్వీరాజు తల్లి ఒక రాజప్రతినిధి మండలి సహాయంతో పరిపాలనను నిర్వహించింది.

ఈ కాలంలో కదంబవాస రాజ్యానికి ప్రధానమంత్రిగా పనిచేశాడు. జానపద కథలలో ఆయన కైమాస, కైమాష లేదా కైంబాస అని కూడా పిలువబడ్డాడు. కథలు ఆయనను యువరాజుకు అంకితభావంతో పనిచేసిన సమర్థుడైన పరిపాలకుడిగా, సైనికుడిగా వర్ణిస్తాయి. పృథ్వీరాజ విజయ ప్రకారం పృథ్వీరాజు పాలన తొలి సంవత్సరాలలో జరిగిన అన్ని సైనిక విజయాలకు ఆయనే బాధ్యుడు. రెండు వేర్వేరు కథల ప్రకారం కదంబవాసను

# అమరవీరులు

తరువాత పృథ్వీరాజే చంపేశాడు. పృథ్వీరాజ–రాసో ప్రకారం రాజుకు ఇష్టమైన ఉపపత్ని కర్ణాటి గదిలో మంత్రిని చూసిన తర్వాత పృథ్వీరాజు ఆయనను చంపేశాడు. పృథ్వీరాజ–ప్రబంధం ప్రకారం ప్రతాప–సింహ అనే వ్యక్తి మంత్రి మీద కుట్ర పన్ని పదేపదే జరుగుతున్న ముస్లిం దండయాత్రలకు మంత్రే కారణమని పృథ్వీరాజును నమ్మించాడు. ఈ రెండు వాదనలు చారిత్రాత్మకంగా తప్పుగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే చారిత్రాత్మకంగా చాలా విశ్వసనీయమైన 'పృథ్వీరాజ విజయ'లో అటువంటి సంఘటన గురించి ఎక్కడా ప్రస్తావించలేదు.

పృథ్వీరాజు తల్లికి పినతండ్రి అయిన భువనైకమల్ల ఈ కాలంలో మరొక ముఖ్యమైన మంత్రి. 'పృథ్వీరాజ విజయ' ప్రకారం ఆయన ఒక పరాక్రమవంతుడైన సేనాధిపతిగా గరుత్మంతుడు విష్ణువుకు సేవ చేసినట్లుగా ఆయన పృథ్వీరాజుకు సేవ చేశాడు. ఆ గ్రంథం ఆయన "నాగులను లొంగదీసుకునే కళలో నిపుణుడు" అని కూడా పేర్కొంది. 15వ శతాబ్దపు చరిత్రకారుడు జోనరాజ ప్రకారం ఇక్కడ "నాగ" అంటే ఏనుగులు. అయితే హర్ బిలాసు శారద నాగ అనే పదాన్ని ఒక తెగ పేరుగా అన్వయించి భువనైకమల్ల ఈ తెగను ఓడించాడని సిద్ధాంతీకరించారు.

చరిత్రకారుడు దశరథ శర్మ ప్రకారం పృథ్వీరాజు క్రీ.శ. 1180లో (1237 విక్రమ సంవత్సరం) పరిపాలన మీద పూర్తి నియంత్రణ సాధించాడు.

(ఇంకా ఉంది )



# తరగతి గదే ఒక ప్రయోగశాల

మీలో చాల మంది చక్కగా ప్రయోగ శాలలో సైన్సు ప్రయోగాలను విద్యార్దులకు సులభంగా వివరిస్తూ ఉంటారు . వాటిని అక్షరబద్ధం చెయ్యండి . ఒకటి రెండు బొమ్మలు( ఫోటో తీసి ) కలిపి మాకు పమపండి .ఉత్తమమైన ప్రయోగాన్ని ప్రచురించటమే కాక బహుమతి కూడా గెలుచుకొండి .

మీ పేరు :

పాఠశాల చిరునామా :

ప్రయోగం పేరు :

ప్రయోగం వివరణ :

ప్రయోగం బొమ్మలు :



చివరగా ప్రయోగం మీ సొంతమని హామీ పత్రం తప్పనిసరి . ఎదో ఒక బొమ్మలో మీరు ఉండేటట్లు చుడండి .

మీలో చాల మంది చక్కగా ప్రయోగ శాలలో సైన్సు ప్రయోగాలను విద్యార్దులకు సులభంగా వివరిస్తూ ఉంటారు .మీరు కనుక మీ పాఠశాలలో సైన్సు ఎక్సిబిషన్ నిర్వహించే ఉద్దేశ్యం ఉంటె మాకు తెలియ చెయ్యండి . మీకు ప్రోత్సాహం ఇవ్వటమే కాకుండా , మీ ప్రదర్శనకు సంబంధించిన వార్తలను ఫోటోలతో ఉచితంగా పత్రికలో ప్రచురిస్తాము .

మీ విద్యార్ధులకు ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహనా లేదా ?అటువంటి కార్యక్రమం నిర్వహించాలని అనుకుంటున్నారా ? అయితే మాకు రాయండి , కృత్రిమ మేధ, రాకెట్ ప్రయోగాలు , బయోటెక్నాలజీ ..ఇలా వివధ రంగాలలో నిష్ణాతులైన వారిచే ఉచితంగా అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తాము .పూర్తిగా ఉచితం ..ఎటువంటి రుసుము అవసరం లేదు .



# నెయ్యి కల్తీ గుర్తించటం ఎలా ?

నెయ్యి భారతీయుల ఆహారంలో ప్రధాన భాగం. ఆయుర్వేదంలో నెయ్యికి చాలా ప్రాధాన్యత ఉంది. సంస్కృతంలో నెయ్యిని ఘృతం అని అంటారు. నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇది శరీరానికి పుష్టిని ఇస్తుంది. తీసుకునే విధానాన్ని బట్టి అద్భుతమైన ఫలితాలు కూడా ఇస్తుంది. స్వచ్ఛమైన నెయ్యి బోలెడు రోగాలను నయం చేస్తుంది కూడా. నెయ్యిని ముఖ్యంగా తీపి పదార్థాల తయారీకి ఉపయోగిస్తారు. అసలు నెయ్యి కల్తీ కావడం ఏమిటి? నెయ్యిని కల్తీ చేయడానికి వాటిలో ఏమి కలుపుతారు? మనం కొనుగోలు చేసిన నెయ్యి కల్తీని గుర్తించడం ఎలా? అని అనేకరకాల ప్రశ్నలు తాజాగా ఉత్పన్నమవుతున్నాయి. అయితే స్వచ్ఛమైన నెయ్యికి కల్తీ నెయ్యికి తేడా ఉంటుందని ఆహార నిపుణులు చెబుతున్నారు. స్వచ్ఛమైన నెయ్యి గోల్డెన్ ఎల్లో, లైట్ బ్రౌన్ రంగులో ఉంటుందని, కల్తీ నెయ్యి స్వచ్ఛమైన నెయ్యి రంగు కంటే చిక్కటిరంగులో కనిపిస్తుందని చెబుతున్నారు.

స్వచ్ఛమైన నెయ్యికి కల్తీ నెయ్యికి తేడా ఇదే ఇక స్వచ్ఛమైన నెయ్యి మంచి తీయని సువాసన వస్తే కల్తీ నెయ్యి అదోరకమైన కృత్రిమమైన వాసనతో ఉంటుందని నెయ్యి కల్తీ జరిగితే ఈజీ గానే గుర్తించవచ్చు అని చెబుతున్నారు. ఇక రుచి కూడా స్వచ్ఛమైన నెయ్యికి, కల్తీ నెయ్యికి తేడా స్పష్టంగానే ఉంటుందని చెబుతున్నారు. స్వచ్ఛమైన నెయ్యిని చెయ్యితో తాకితే ముద్దగా ఉంటుందని, పూస పూసగా అనిపిస్తుందని, అదే కల్తీ నెయ్యి నూనె మాదిరిగా జారిపోతుందని చెబుతున్నారు. కల్తీ నెయ్యి తయారీ ఇలా సోయాబీన్, పామాయిల్, సన్ ఫ్లవర్ వంటి నూనెలతో, రంగు, రుచి కోసం అనేక సింథటిక్ పదార్థాలు కలిపి కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారని ఈ నెయ్యిని గుర్తించడం అంత కష్టమైన పని కాదని చెబుతున్నారు. నెయ్యి నాణ్యతను నిర్ధారించడానికి మనం ఇంట్లోనే సింపుల్ గా కొన్ని రకాల పరీక్షలు చేసుకోవచ్చని, తద్వారా నెయ్యి కల్తీ జరిగిందా లేదా అన్నది తెలుసుకోవచ్చని చెబుతున్నారు.

ఫ్రిజ్ లో పెడితే నెయ్యి కల్తీ తేలిపోతుంది స్వచ్ఛమైన నెయ్యి అయితే దానిని కొన్ని గంటల పాటు ఫ్రిజ్లో ఉంచితే గడ్డ కడుతుందని అలా గడ్డ కట్టలేదంటే అది కల్తీ నెయ్యిగా అర్థం చేసుకోవాలని చెబుతున్నారు . అంతేకాదు పొయ్యి మీద వేడి చేయడం వల్ల కూడా స్వచ్ఛమైన నెయ్యి, కల్తీ నెయ్యికి మధ్య తేడా తెలుస్తుందని చెప్తున్నారు. వేడి చేసినా, నీటిలో కరిగించినా నెయ్యి కల్తీ తెలుస్తుంది స్వచ్ఛమైన నెయ్యిని వేడి చేసినప్పుడు అది స్పష్టమైన ద్రవంగా మారుతుందని, త్వరగా కరిగిపోతుందని, అదే కల్తీ నెయ్యి అయితే ఎక్కువ సమయం పడుతుందని దీనితో కూడా గుర్తించవచ్చునని చెబుతున్నారు. ఇక నీటిని వేడి చేస్తే అందులో ఒక టూ టీ స్పూను నెయ్యి వేసి కరిగిస్తే స్వచ్ఛమైన నెయ్యి పైన తేలుతుందని, కల్తీ నెయ్యి దిగువకు మునిగిపోతుందని లేదా నీళ్లలో కలిసిపోతుందని చెబుతున్నారు. నెయ్యి కల్తీ

గుర్తించటం ఇక రుచి ద్వారా కూడా స్వచ్ఛమైన నెయ్యిని, కల్తీ నెయ్యిని గుర్తించవచ్చు అని చెబుతున్నారు. ఒక పేపర్ పైన లేదా ఒక తెల్లటి వస్త్రం పైన నెయ్యి చుక్కను వేసి ఉంచితే కొన్ని నిమిషాలలో స్వచ్ఛమైన నెయ్యి జిడ్డుగా మరక పడదని, అదే కల్తీ నెయ్యి జిడ్డుగా మరక పడుతుందని చెబుతున్నారు.

కల్తీ నెయ్యి ఇలా గుర్తించాలి..

సువాసన..

స్వచ్ఛమైన నెయ్యి ప్రత్యేకరమైన వాసన కలిగి ఉంటుంది. ఇది వేడి చేసినప్పుడు వాసన అధికం అవుతుంది. కృత్రిమ లేదా కల్తీ నెయ్యిలో వాసన ఉండదు.

రంగు..

అసలైన ఆవు నెయ్యి లేత బంగారు పసుపు రంగులో ఉంటుంది. కృత్రిమ నెయ్యి లేదా కల్తీ నెయ్యి రంగులో తేడాగా కనిపిస్తుంది. అలాగే స్వచ్ఛమైన నెయ్యి చూడగానే ప్రకాశవంతంగా ఉంటుంది.

ఆకృతి..

స్వచ్ఛమైన నెయ్యి గది ఉష్ణోగ్రత వద్ద క్రీమ్ లాగా మృదువుగా ఉంటుంది. ఫ్రిజ్ లో ఉంచినప్పుడు కొద్దిగా గడ్డకడుతుంది. కానీ దాన్ని కరిగిస్తే సులువుగా కరుగుతుంది.

స్పష్టత..

నెయ్యి స్వచ్ఛంగా ఉందా లేదా అనేది చెక్ చేయడానికి ఒక పాన్ లో కొంచెం నెయ్యి వేసి వేడి చేయాలి. నెయ్యి అడుగున ఎలాంటి అవక్షేపాలు లేకపోతే అది స్వచ్ఛమైనది. అవక్షేపాలు ఉంటే నెయ్యి కల్తీది.

చల్లని వాతావరణం..

స్వచ్ఛమైన నెయ్యిని ఫ్రిజ్ లో ఉంచితే అది గడ్డకడుతుంది. గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితే అది మృదువుగా మారుతుంది. కానీ ఫ్రిజ్ ఉంచినా కూడా ద్రవంగా ఉంటే అందులో ఇతర నూనెలు లేదా కొవ్వులు ఉండే అవకాశం ఉండవచ్చు

★★★★★

# బొమ్మకు కథ

ఈ క్రింది బొమ్మకు కథ రాసి పంపండి ఉత్తమమైన కథకు రూ 116 /-బహుమతి పొందండి
నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,కథ కనీసం ప్రింటులో ఒక పేజి రావాలి
కథ యుని కోడ్ లో టైపు చేసి పంపాలి ,చేతి రాత కథలు స్వీకరించబడవు పంపవలసిన
చిరునామా sumathibalapatrika@gmail.com ఆఖరు తేది :15-07-2026



## బొమ్మలు వేసి పంపండి

### అంశం : దేవాలయం

నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,A4 సైజు పపెర్ మీద గీసి ఫోటో తీసి పంపండి

తల్లి తండ్రులు , ఉపాధ్యాయులు పిల్లలను పోటిలకు ప్రోత్సహించండి .పోటిలో గెలిచిన వారి ఫోటతో పాటు వారి తల్లి తండ్రుల , ఉపాద్యాయుల వివరాలు కుడా ప్రచురిస్తాము

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ఆఖరు తేది :15-07-2026

## పజిల్:

16 గళ్ళచతురస్త్రాకారం లో 4 రాణులను ఉంచండి .ఏ రాణి ఇంకో రాణి తో నిలువుగా అడ్డంగా కర్ణం గా ఎదురు ఎదురుగా రాకూడదు


వివరంగా మీ సమాధానం రాయండి .ఉత్తమ సమాధానానికి 116/– బహుమతి పొందండి .

ఆఖరు తేది :15-07-2026

సుమబాల
పిల్లల మాస పత్రిక




# ఆలీబాబా 40 దొంగలు



# బొమ్మల కథ


అనుకున్నట్టే రెండు సంచుల్లో సర్దుకుని బయటపడ్డాడు
తేరుచుకో ససేం
మళ్ళి ఆ దొంగలు ఎక్కడ వస్తారో ఏమో అని త్వరగా అక్కడనుంచి బయటపడ్డాడు
తనతో తెచ్చిన డబ్బు మూటలను గడ్డి లో దాచి గాడిదల మీద వేసి ఇంటికి బయలుదేరాడు
ఇప్పటికే ఆలస్యం అయ్యింది త్వరగా వెళ్ళాలి

# బొమ్మల కథ



తనతో పాటు తీసుకు వస్తున్న
డబ్బు మూటలు ఎవరు
చూడలేదని నిర్ధారించుకుని
మెల్లగా తన ఊళ్ళోకి
ప్రవేశించాడు
మొత్తానికి
ఇంటికి
చేరుకున్నాను
నా బిబిజాన్ కి
ఈ డబ్బు మొత్తం
చూపించాలి

# తప్పులను కనిపెట్టండి



# కనుక్కోండిచూద్దాం

పక్షి తన పిల్లలను చేరే మార్గం
చూపండి ....



# రంగులు వేయండి



